తరంగాలు
జాతీయ దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



ఎడిటర్: గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం 2 డిసెంబర్ 2025
సంపుటి 99
సంచిక :4
పేజీలు 8
వెల/5 రూ

Epaper:www tarangalu.com

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna


## బంగ్లా రైఫిల్స్ వెనుక హసీనా హస్తం!

- తిరుగుబాటుకు మాజీ ప్రధానే ఆదేశించినట్లు ఆరోపణలు
- అప్పటి ఆవామీ లీగ్ ప్రభుత్వ నేతలదీ ప్రత్యక్ష పాత్ర..
- తీవ్ర ఆరోపణలు చేసిన దర్యాప్తు కమిషన్



డాకా, డిసెంబర్ 1: బంగ్లాదేశ్‌లో 16 ఏళ్ల క్రితం జరిగిన రైఫిల్స్ తిరుగుబాటు వెనుక ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా హస్తం ఉ న్నట్లు దర్యాప్తు కమిషన్ తా జాగా ఆరోపించింది. హసీనానే తిరుగుబాటుకు స్వయంగా ఆదేశించారని విచారణలో తేలినట్లు పేర్కొం ది. బంగ్లాదేశ్ రైఫిల్ ఎటాక్ కేసులో ఢాకాలోని ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణ శిక్ష వే సిన విషయం తెలిసిందే2009లో జరిగిన రైఫిల్స్ తిరుగుబాటు అప్పుడు బంగ్లా ఆర్మీ ని బలహీనపర్చేందుకు భారత్ మద్దతు ఇ చ్చిందని కమిషన్ ఆరోపించింది. గతేడాది హసీనా స్వదేశాన్ని వీడిన తర్వాత ఏర్పాటైన యూనస్ ప్రభుత్వం బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుపై దర్యాప్తునకు ఒక కమిషన్ వేసిం ది. విచారణ చేసిన కమిషన్ తాజాగా నివేదికను వివరాలు 2లో..

## డ్రామాలు వద్దు!

-పార్లమెంటులో విధానాలపై చర్చ జరగాలి
-విపక్షాలు ఓటమి బాధ నుంచి బయటపడాలి: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, డిసెంబర్ 1 : పార్లమెంట్ శీతాకాల సమావేశాల సంద ర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సభలో డ్రామాలు వద్దని, దేశానికి అవసరమైన విషయాలపైనే దృష్టి పెట్టాలని సారించాలని హితవు పలికారు. నినాదాలు చేయడానికి బయట చాలా వేదికలు ఉన్నాయని, పార్లమెంటును మాత్రం విధాన రూపకల్పనకు పరిమితం చేయాలని ఆయన సూచించారు. సోమవారం సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా ఎదుట మాట్లాడిన ప్రధా ని, ఫలవంతమైన చర్చలు జరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. శీతాకాల సమావేశాలు కేవలం ఒక సంప్రదాయం వివరాలు 2లో..

## విలీనం మాటున!

ఔటర్ రింగ్ రోడ్డే.. ఇక జీహెచ్ఎంసీ సరిహద్దు
-సాధ్యసాధ్యాలపై భిన్న వాదనలు..
-సిబ్బంది కొరత, నిధుల లేమిని అధిగమించేదెలా?
-ధనిక, పేద మున్సిపాలిటీల మధ్య ఆర్థిక అంతరాల మాటేంటి?



2లో..

## అభివృద్ధికే పెద్దపీట



- సర్పంచ్‌లుగా మంచోళ్లను ఎన్నుకోండి
- పదేళ్లలో వందేళ్లకు సరిపడా అభివృద్ధి
- పాలమూరులో పసిడి పంటలు పండాలివడ్డించే వాడినే నేను.. ఎన్ని నిధులైనా ఇస్తా
- మక్తల్ ప్రజాపాలన- ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.1,038 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాన


నారాయణపేట. డిసెంబర్ 1 : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంచి వాళ్లను ఎన్నుకోవాలి. ఎమ్మెల్యే, మంత్రుల వద్దకు వెళ్లి పనులు మంజూరు చేయించుకునే నాయకులను సర్పంచులుగా గెలిపించుకుంటే పల్లెలు అభివృద్ధి చెందుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారుప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సభకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. అంతకు ముందు రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, కోమటిరెడ్డి వివరాలు 2లో..

## హిల్ట్‌తో దోపిడీ

కారుచౌకగా విలువైన భూములు
-ఆ పాలసీని నిలిపివేసేలా ఆదేశాలివ్వాలి
-రిటైర్డ్ హైకోర్టు జడ్జితో కమిటీవేయాలి
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బీజేపీ
-7న మహాధర్నా



3లో..



### ఎస్ఐఆర్‌పై దద్దరిల్లిన

## పార్లమెంటు

చర్చకు ప్రతిపక్షాలు పట్టు
రాజ్యసభలో వాకౌట్
ఆందోళన మధ్యే మణిపూర్ జీఎస్‌టి బిల్లు

న్యూఢిల్లీ బ్యూరో : శీతాకాల సమావేశాలను ఇంతకు ముందెన్నడూ లేని విధంగా కుదించిన కేంద్ర ప్రభుత్వం, తొలిరోజే పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించింది. తీవ్ర విమర్శలకు గురైన ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అత్యవసర చర్చ జరపాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను తిరస్కరించడం ద్వారా ప్రభుత్వం తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను తుంగలో తొక్కింది. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సహేతుకమైన డిమాండ్‌కు సానుకూలంగా స్పందించాల్సిన కేంద్రప్రభుత్వం, ఉభయ సభల్లోనూ ధిక్కార వైఖరిని అవలంబించింది. ఫలితంగా లోక్‌సభ పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమవగానే, ఇటీవల మరణించిన సభ్యులకు లోక్‌సభ సంతాపం ప్రకటించింది. వన్డే ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళల క్రికెట్ జట్టుకు సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఆ తరువాత ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. ఈ సమయంలో ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు వివరాలు 3లో..

## 18 నెలల్లో రూ.50 వేల కోట్లు

పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి
2027లో జాతికి అంకితం చేస్తాం
సాగులో రైతులు సాంకేతికతను అందుకోవాలి
వైకాపా నిర్వాకంతో కొందరు లేడీ డాన్లుగా మారారు
ఏలూరు జిల్లా నల్లమాడు ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏలూరు:ప్రజా వేదికపై మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుగతంలో వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో కొందరు మహిళలు గం జాయి అమ్మి, లేడీ డాన్లుగా ఎదిగారు. తాజాగా నెల్లూరులో ఓ మహిళ బయటకొ చ్చారు. నాటి ప్రభుత్వం గంజాయి కట్టడికి ఒక్క సమీక్షా చేయ లేదంటే, వైకాపా ఎంత ప్రమాదకర పార్టీయో ప్రజలు ఆలోచించాలి. ఇది ఆడబిడ్డల గౌరవాన్ని కాపాడే ప్రభుత్వం. అందుకే స్త్రీ శక్తి అమలు చేస్తున్నాం. చంద్రబాబు వివరాలు 2లో..

## వణికిస్తున్న దిత్వా

తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు- భీతిల్లుతున్న వరి రైతులు
కొడవలూరులో 38.7 మిల్లీమీటర్ల వర్షపాతం



నెల్లూరు, : దిత్వా తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. చలి వణికిస్తోంది. వరి రైతులు భీతిల్లుతున్నారు. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉంది. నెల్లూరు జిల్లాలో మోస్తరు వర్షాలు కురిశాయి. కొన్నిచోట్ల భారీ వర్షాలు పడ్డాయి. జనజీవనంపై ఈ ప్రభావం పడిందే. నెల్లూరులోని మాగుంట లేవుట్‌తోపాటు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నెల్లూరు జిల్లాలోని సముద్ర తీర ప్రాంత వాసులను ముందుజాగ్రత్త చర్యగా సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. తిరుపతి, చిత్తూరుల్లో ముసురు వాన రెండో వివరాలు 3లో..

## ఏఐని ఎందుకు వాడట్లేదు.. ఆర్బీఐకి సుప్రీం ప్రశ్న




2లో..

## బంగ్లా రైఫిల్స్ వెనుక హసీనా హస్తం!

మొదటి పేజీ తరువాయి

విడుదల చేసింది. హసీనా ఆదేశాలతో మాజీ ఎంపీ ఫజ్లే నూర్ తపోష్ తిరుగుబాటును ముందుండి నడిపించినట్లు పేర్కొంది.అప్పుడు జరిగిన హత్యలకు హసీనానే కారణమని ఆరోపించింది. రైఫిల్స్ తిరుగుబాటు అప్పుడు హసీనాకు మద్దతుగా భా రత్ నిలిచిందని, బంగ్లాలో అస్థిరతను ప్రేరేపించిందని కమిషన్ తీవ్ర ఆరోపణలు చే సింది. కాగా విద్యార్థుల ఆందోళనతో ప్రధాని పదవి నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్ వీడి భారత్‌కు వచ్చింది. ఆ నాటి నుంచి ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో హసినా నివసిస్తున్నారు. ఆమె పలు కేసుల్లో దోషిగా ఉన్నందున తిరిగి బంగ్లాకు అప్పగించాలని ఆదేశ తాత్కాలిక ప్రభుత్వం అనేక సార్లు భారత్‌ను కోరింది.

## డ్రామాలు వద్దు!

మొదటి పేజీ తరువాయి

కాదని, దేశాన్ని శరవేగంతో ప్రగతి పథంలో నడిపించే ప్రయత్నాలకు కొత్త శక్తినిచ్చే మార్గమని ప్రధాని అన్నారు. 'భారతదేశం ప్రజాస్వామ్య స్ఫూర్తితో జీవిస్తోంది. ఇటీవలి బీహార్ ఎన్నికల్లో భారీగా పోలైన ఓటింగ్, ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని బలపరిచింది. ప్రజాస్వామ్యం ద్వారా ఫలితాలు సాధించగలమని భారత్ నిరూపించింది. ప్రపంచం మన ప్రజాస్వామ్య, ఆర్థిక వ్యవస్థల బలాన్ని నిశితంగా గమనిస్తోంది' అని ఆయన వివరించారు.

విపక్షాల వైఖరిపై మండిపాటు

విపక్షాల వైఖరిని ప్రధాని తీవ్రంగా తప్పుబట్టారు. 'దేశం కోసం పార్లమెంటు ఏం ఆ లోచిస్తోంది, ఏం చేయాలనుకుంటోంది అనే దానిపై ఈ సమావేశాల్లో దృష్టి సారించాలి. ఇటీవల ఎన్నికల ఓటమి బాధ నుంచి విపక్షాలు బయటకు వచ్చి, తమ బాధ్యతను నిర్వర్తించాలి. కానీ దురదృష్టవశాత్తూ కొన్ని రాజకీయ పార్టీలు తమ ఓటమిని అంగీకరించలేకపోతున్నాయి' అని మోదీ విమర్శించా రుబీహార్ ఎన్నికలు ముగిసి రోజులు గడిచినా, వారి మాటలు వింటుంటే ఓటమి బాధ ఇంకా వదిలినట్టు లేదని ఆయన ఎద్దేవా చేశారు. సభలో కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలకు మాట్లాడే అవకాశం లభించడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. తొలిసారి ఎన్నికైన వారు, యువతరం ఎంపీలు సభలో మాట్లాడలేకపోతున్నారు. తమ ప్రాంత సమస్యలను వినిపించలేకపోతున్నారు. దేశాభివృద్ధికి అనుకూలంగా మాట్లాడినా వారిని అడ్డుకుంటున్నారువారికి అవకాశం కల్పించడం మనందరి బాధ్యత' అని ఆయన అన్నారు. 'డ్రామాలు చేయడానికి చాలా చోట్లున్నాయి, ఎవరైనా అక్కడ చేసుకోవచ్చు. కానీ ఇక్కడ జరగాల్సింది డెలివరీ.. డ్రామా కాదు. నినాదాలు చేయడానికి దేశం మొత్తం ఉంది. ఎక్కడ ఓడిపోయారో అక్కడ నినాదాలు చేశారు, రేపు ఎక్కడ ఓడిపోతారో అక్కడ కూడా చేయొచ్చుకానీ పార్లమెంటులో మాత్రం విధానాలపైనే దృష్టి పెట్టాలి' అని ప్రధాని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో నెగిటివిటీ పనికొస్తుందేమో గానీ, దేశ నిర్మాణానికి సానుకూల దృక్పథమే అవసరమని ఆయన హితవు పలికారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ప్రజా వ్యతిరేకత కారణంగా సొంత రాష్ట్రాల్లో పర్యటించలేని స్థితిలో ఉన్నాయని, అలాంటి పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. పార్లమెం టులో డ్రామాలొద్దన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర చట్ట సవరణ (ఎస్ఐఆర్), ఢిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె ప్ర శ్నించారు.ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, 'సర్', కాలుష్యం వంటివి త్రీవమైన అంశాలపై పార్లమెంటులో చర్చిద్దామని, వీటిపై చర్చ లేనప్పుడు ఇక పార్లమెంట్ దేనికని ఆమె ప్రశ్నించారు. ప్రజా సమస్యలను లేవనెత్తడం డ్రామా అని అనడం సరికాదని ఆమె అన్నారు. చర్చ వద్దనడమే డ్రామా అవుతుందని ప్రియాంక గాంధీ మండిపడ్డారు.

## ఏఐని ఎందుకు వాడట్లేదు.. ఆర్బీఐకి సుప్రీం ప్రశ్న

న్యూఢిల్లీ: డిజిటల్ అరెస్టులపై దేశమంతా ఒకే తరహా దర్యాప్తు ఉండాలని, డిజిటల్ అరెస్టులకు సంబంధించిన కేసుల సంఖ్య పెరుగుతుండటంపై సుప్రీంకోర్టు సోమవారం ఆందోళన వ్యక్తం చేసింది. విచారణ సందర్భంగా ఈ కేసులను ఇప్పుడు సీబీఐ దర్యాప్తు చేస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా డిజిటల్ అరెస్టులకు సంబంధించిన కేసుల సంఖ్య వేగంగా పెరిగిందని, చాలా ఆందోళనకరమైనదని కోర్టు తెలిపింది. అవినీతి నిరోధక చట్టం (%ూజూా%) కింద లింక్డ్ బ్యాంక్ ఖాతాలు తెరిచినప్పుడు బ్యాంకర్ల పాత్రపై దర్యాప్తు చేయడానికి సీబీఐకి స్వేచ్ఛ ఇవ్వబడిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ వెల్లడించారుడిజిటల్ అరెస్టుల పెరుగుతున్న సంఘటనలపై సుమోటోగా విచారణ చేపట్టిన కేసులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%)ను ఒక పార్టీగా చేరుస్తూ సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. ఈ విషయంలో కోర్టుకు సహాయం చేయాలని సుప్రీంకోర్టు ఆర్బీఐని కోరింది. అటువంటి ఖాతాలను గుర్తించడానికి, అటువంటి నేరాల ద్వారా వచ్చే ఆదాయాన్ని స్తంభింపజేయడానికి ఏఐ- ఆధారిత మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీలను ఎందుకు వాడట్లేదని కోర్టు ఆర్‌బిఐని ప్రశ్నించిందిఐటీ ఇంటర్మీడియరీ రూల్స్ 2021 ప్రకారం, ఈ విషయంలో అన్ని విభాగ అధికారులు సీబీఐకి పూర్తి సహాయం అందిస్తారని కోర్టు పేర్కొంది. ఈ కేసు దర్యాప్తులో సీబీఐతో ఇంకా సహకరించని రాష్ట్రాలు వెంటనే సహకరించాలని, తద్వారా దర్యాప్తు పెద్ద ఎత్తున నిర్వహించవచ్చని కోర్టు ఆదేశించింది. అవసరమైతే సీబీఐ ఇంటర్‌పోల్ సహాయం తీసుకుంటుందని, సిమ్ కార్డు దుర్వినియోగదారులను నిశితంగా పరిశీలించాలని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లకు సుప్రీంకోర్టు సూచించింది.

# విలీనం మాటున!

హైదరాబాద్, సిటీ : జీహెచ్ఎంసీని విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యం వినడానికి బాగానే ఉన్నా.. ఆచరణలో మాత్రం అడుగడుగునా సవాళ్లు ఎదురుకానున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం కోటికి పైగా జనాభా ఉంది. విస్తరణ తర్వాత 2 కోట్లకు పెరగనుందిఅంటే రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు సగం జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉంటుంది. జీహెచ్ఎంసీ పరిధి ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్లు. విస్తరణ తర్వాత దాదాపు 2,735 చదరపు కిలోమీటర్ల వరకు ఉండనుంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ వార్షిక బడ్జె ట్ 8 వేల కోట్లు దాటగా.. విస్తరణ తర్వాత రూ.15 వేల కోట్లు దాటే అవకాశాలున్నా యి. విలీనం జరిగితే ప్రభుత్వం ముందుకు వచ్చే అత్యంత క్లిష్టమైన సమస్య సిబ్బంది కొరత. ప్రస్తుతం 650 చ.కి.మీ పరిధిలో ఉన్న జీహెచ్ఎంసీనే సిబ్బంది కొరతతో అల్లాడుతోందిపారిశుధ్య కార్మికులు, దోమల నివారణ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే చెత్త సేకరణ, రోడ్ల నిర్వహణ కష్టంగా ఉంది. ఇప్పుడు అదనంగా 1400 చ.కి.మీ విస్తీర్ణం వచ్చి చేరితే.. ఈ సమస్యలను ఎలా పర్యవేక్షిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కొత్తగా వేలసంఖ్యలో ఉద్యోగులను నియమించే ఆర్థిక స్తోమత ప్రభుత్వానికి ఉందా అన్నది ప్రశ్నార్థకమే. సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించినా, వారి జీతభత్యాలు తడిసి మోపెడవుతాయిసిబ్బందిని పెంచకుండా విలీనం చేస్తే.. అటు నగరంలో నూ, ఇటు శివార్లలోనూ సేవలు పడకేసే ప్రమాదం ఉంది. శివారు ప్రాంతాల్లో ఇంకా చాలా చోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేదు. సెప్టిక్ ట్యాంకులపైనే ఆధారపడుతున్నారు. జీహెచ్ఎంసీలో కలిపాక వాటన్నిం టికీ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలంటే వేల కోట్లు ఖర్చవుతుంది. అలాగే మంచినీటి సరఫరా కోసం జలమండలి తన నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాలి. ప్రస్తుతం ఉన్న పైప్‌లైన్లు శివా రు కాలనీల దాహార్తిని తీర్చలేకపోతున్నాయిపన్నుల భారం.. తప్పదా.ప్రభుత్వం ప్రస్తుతం పన్నులు పెంచబోమని చెబుతున్నప్పటికీ.. ఏకీకృత పాలన వ చ్చాక పన్నుల ఏకీకరణ తప్పనిసరి అవుతుం ది. ప్రస్తుతం చిన్న మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను తక్కువగా ఉంది. జీహెచ్ఎంసీలో విలీనమైతే.. నగరంతో సమానంగా కాకపోయి నా, ప్రస్తుతం ఉన్నదాని కంటే కచ్చితంగా పన్నులు పెరుగుతాయి. చెత్త సేకరణ ఛార్జీ లు, నీటి బిల్లులు, నాలా పన్ను వంటివి అదనపు భారం కావచ్చు. ఇది మధ్యతరగతి ప్రజ లకు ఆందోళన కలిగించే అంశం. 2007లో అప్పటి ప్రభుత్వం 12 మున్సిపాలిటీలను కలిపి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసిందల్వాల్, ఉప్పల్, కాప్రా, మల్కాజ్‌గిరి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్ వంటి ప్రాంతాలు నగ రంలో కలిశాయి. విలీనమై 17 ఏళ్లు గడిచినా .. మల్కాజ్‌గిరి, ఉప్పల్, కాప్రా వంటి ప్రాం తాల్లో నేటికీ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. చిన్నపాటి వర్షానికే రోడ్లు మునిగిపోతున్నాయి. అంటే, కేవలం విలీనం చేసినంత మాత్రాన అభివృద్ధి జరగదని తేటతెల్లమైంది. సరైన ప్రణాళిక, సరిపడా నిధులు లేకుండా విలీనం చేస్తే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, ఈసారి పక్కా ప్రణాళికతో వెళ్తేనే ఫలితం ఉంటుందని వారు చెబుతున్నారురియల్ ఎస్టేట్ బూమ్ తప్పదు.విలీన నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి మాత్రం పెద్ద వరంగా మారనుంది. జీహెచ్ఎంసీ లిమిట్స్ అనే ట్యాగ్ పడితే చాలు.. భూముల రేట్లు అమాంతం పెరుగుతాయి. పెద్దఎత్తున వెంచర్లు, హైరైజ్ అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు వస్తాయి. బిల్డింగ్ పర్మిషన్లు సులభతరం అయితే ద్వారా నిర్మాణ రంగం ఊపందుకుంటుంది. రిజిస్ట్రేషన్లు, బిల్డింగ్ పర్మిషన్ల ద్వారా ఖజానాకు భారీగా ఆదాయం సమకూరుతుందిఅయితే, ఓఆర్ఆర్ లోపల ఇంకా వందలాది గ్రామాలు, వ్యవసాయ భూములు ఉన్నాయి. విలీనంతో ఈ ప్రాంతాల్లో పట్టణీకరణ వేగవంత మై.. గ్రామీణ సంస్కృతి, వ్యవసాయం పూ ర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురై కాంక్రీట్ జంగిల్స్‌గా మారే ముప్పు లేకపోలేదు. హై డ్రా వంటి సంస్థలు ఉన్నా.. రియల్ మాఫియాను అడ్డుకోవడం సవాలజీహెచ్ఎంసీ విస్తరణ అనేది కాలగమనంలో జరగాల్సిన పరిణామమే. అంతర్జాతీ య నగరంగా ఎదగాలంటే ఇది అవసరం. కానీ, ఇది కేవలం సరిహద్దులు మార్చే ప్రక్రియగా మిగిలిపోకూడదు. సామాన్యుడికి మెరుగైన జీవన ప్రమాణాలు, నాణ్యమైన రోడ్లు, స్వచ్ఛమైన నీరు, కాలుష్యరహిత వా తావరణం అందించినప్పుడే ఈ మెగా సిటీ కల సాకారం అవుతుంది. లేదంటే, సమస్య ల చదరంగంలో హైదరాబాద్ మరో క్లిష్టమైన పరిస్థితిలో బందీ అవుతుంది. బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్ పెంచే క్రమంలో.. బస్తీవాసుల బతుకులు చిత్రవధ కాకుండా చూ డాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందిఆర్థిక అసమానతలు.విలీనమవుతున్న 27 మున్సిపాలిటీల్లో ఆర్థికంగా భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. ము న్సిపాలిటీలుగా మణికొండ, నార్సింగి, కొం పల్లి, బండ్లగూడ జాగీర్, తెల్లాపూర్ వంటివి రియల్ ఎస్టేట్ బూమ్‌తో కాసుల వర్షం కురిపిస్తున్నాయి. అక్కడ మౌలిక వసతులు కొం త మెరుగ్గా ఉన్నాయి. పూర్ మున్సిపాలిటీలుగా జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగా రం, తుక్కుగూడ, జల్‌పల్లి వంటి మున్సిపాలిటీలు ఆదాయం లేక, కనీస రోడ్లు, డ్రైనేజీ లేక సతమతమవుతున్నాయిఅయితే ధనవంతులైన మున్సిపాలిటీల నుంచి వచ్చే మి గులు ఆదాయాన్ని, పేద మున్సిపాలిటీల అభివృద్ధికి మళ్లించే అవకాశం ఉంది. దీనివల్ల సమతూకం వస్తుందని ప్రభుత్వం భావి స్తోంది. మణికొండ, నార్సింగి వాసులు తమ పన్నుల డబ్బు తమ ప్రాంత అభివృద్ధికి కా కుండా వేరే చోటికి మళ్లిస్తారేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇది భవిష్యత్తులో స్థానికంగా అసంతృప్తికి దారితీయవచ్చువిజయవంతం కావాలంటే.భవిష్యత్ పరిపాలన ఎలా ఉండాలి?.. విలీనం విజయవంతం కావాలంటే ప్రభు త్వం ఈ కింది చర్యలు తప్పక తీసుకోవాలని పట్టణ ప్రణాళిక నిపుణులు సూచిస్తున్నా రు. మొత్తం నగరాన్ని ఒకే కమిషనర్ పాలించడం అసాధ్యం. ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 10- నుంచి 12 జోన్లకు పెంచాలి. జోనల్ కమిషనర్లకు పూర్తి ఆర్థిక, పరిపాలన అధికారాలు ఇవ్వాలి. చిన్న చిన్న సమస్యలకు హెడ్ ఆఫీస్ చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదువిలీన ప్రాంతాల అభివృద్ధికి వచ్చే ఐదేళ్ల పాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. కేవలం అక్కడి పన్నుల ఆదాయంపైనే ఆధారపడకుండా.. ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో నిధులు ఇవ్వాలి.యుద్ధ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలి. ప్రతి 500 ఇళ్లకు ఒక పారిశుధ్య కార్మికుడు ఉండేలా చూడాలి. ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న గ్రోత్ కారిడార్లలో ప్రజా రవాణాను మెట్రో, బస్సులు విస్తరించాలి. లేదంటే ట్రాఫిక్ సమస్యలు నరకప్రాయంగా మారుతాయిప్రభుత్వం ఆలోచన.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ భారీ నిర్ణయం వెనుక ప్రధానంగా మూడు బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. సమగ్ర అభివృద్ధి ప్రస్తుతం కోర్ సిటీ పాత ఎంసీహెచ్ ఒకలా, విలీన ప్రాంతాలు మరోలా, శివారు మున్సిపాలిటీలు ఇంకోలా అభివృద్ధి చెందుతున్నాయిఒక రోడ్డు వేయాలన్నా, డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలన్నా.. ఒక మున్సిపాలిటీ దాటగానే మరో మున్సిపాలిటీ అనుమతులు, నిధుల కొరత అడ్డంకిగా మారుతోంది. ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఒకే పాలనా గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా మాస్టర్ ప్లాన్‌ను ఏకతాటిపై అమలు చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను మెగా సిటీగా ప్రొజెక్ట్ చేయాలంటే జనాభా, విస్తీర్ణం కీలకం2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, సుమారు 2 కోట్ల జనాభాతో కూడిన నగరం ఏర్పడితే.. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ , జైకా వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి భారీ నిధులు, రుణాలు పొందడం సులభమవుతుంది. రాజకీయంగా చూస్తే.. శివారు ప్రాంతాల్లో ఉన్న వివిధ సమీకరణాలను ఒకే గొడుగు కిందకు తేవడం ద్వారా పాలనపై పట్టు సాధించవచ్చని, తద్వారా నియోజకవర్గాల పునర్విభజన లేదా వార్డుల పెంపు ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారువిలీన నిర్ణయం వెలువడగానే అధికారులు తెర వెనుక భారీ కసరత్తు ప్రారంభించారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు గత కొన్ని రోజులుగా వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. వారు ప్రధానంగా దృష్టి పెట్టిన అంశాలు ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 150 వార్డులు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన చూస్తే.. కొన్ని వార్డుల్లో లక్షల్లో జనం ఉంటే, మరికొన్నింటిలో వేలల్లోనే ఉన్నారుఈ అసమానతలను తొలగించి, కొత్తగా వచ్చే 27 మున్సిపాలిటీలను కలుపుకుని వార్డుల సంఖ్యను 250కు పెంచాలని అధికారులు ప్రణాళిక రచిస్తున్నారు. ప్రస్తుతం ఒక సర్కిల్ రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించి ఉంటోంది. దీనివల్ల పాలనాపరమైన ఇబ్బందులు వస్తున్నాయి. దీన్ని సవరించి.. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు సర్కిళ్లు ఉండేలా డీలిమిటేషన్ చేస్తున్నారు. ఇప్పటికే కాప్రా, బేగంపేట్ సర్కిళ్లలో ఈ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 28 సర్కిళ్లలో పనులు జరుగుతున్నాయని సమాచారం.విలీనం కానున్న ప్రాంతాలు బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, నిజాంపేట్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్ కేసర్, గుండ్లపోచంపల్లి, మేడ్చల్, తూముకుంట, కొంపల్లి, దుండిగల్. బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, పెద్ద అం బర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయాంజాల్, నార్సింగి, మ ణికొండ, ఆదిబట్ల, తుక్కుగూడ, ఇబ్రహీంపట్నం కొంత భాగం.

# అభివృద్ధికే పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహతో కలి సి నేరుగా మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారుఅక్కడి నుంచి సభా వేదిక వద్దకు చేరుకుని రూ.1038 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజా విజయోత్సవాల సభలో సీఎం ప్రసంగించారు. పదేళ్లు అధికారంలో ఉంటే అన్ని చేసుకోవచ్చు. 35 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పంచాయతీ తెంచా ముపందేళ్ల నుంచి కానీ బీసీ కుల గణన చేశాం. రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇస్తున్నాం. మీ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి పెద్దకొడుకుగా గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని నడిపి స్తున్నాడని సీఎం పేర్కొన్నారు. పాలమూరును పట్టించుకోలే.ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు జిల్లాను ఎవరూ పట్టించుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 2023 డిసెంబరు 7 అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వంలో పాలమూరు జిల్లా ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేల బలగంతో పంపిస్తే తాను తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిని అయ్యానని పేర్కొన్నారు. వచ్చే పదేళ్లలో వందేళ్లకు సరిపడా జిల్లాను అభివృద్ధి చేసుకుందాం అని చెప్పారు. వడ్డించే వాడినే నేను జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకోవడానికి ఎన్ని నిధులైనా ఇస్తానని హామీ ఇచ్చారు.మక్తల్ నుంచే శ్రీకారం..ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని క్యాబినెట్ లో నిర్ణ యం తీసుకుందని తెలిపారు. విజయోత్సవాల తొలి సభను వెనుకబడిన మక్తల్‌లో ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీహరి కోరడం తో ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారుఉమ్మడి రా ష్ట్రంలో మన జిల్లాకు చెందిన బూర్గుల రామకృష్ణ సీఎం అయ్యారని, మళ్లీ 75 ఏళ్ల తర్వా త మీ ఆశీర్వాదంతో పాలమూరు బిడ్డ సీ ఎం అయ్యాడని తెలిపారు. 2014లో తెచ్చి న జీవో 69ను మంజూరు చేయిస్తే గత ప్రభుత్వం తొక్కి పెట్టింది. చివరకు ఆ ప్రాజె క్టు సాధన సమితి ఏర్పాటు చేసి గొంతెత్తి నినదించిందిఇప్పుడు తాము ఆ ప్రాజెక్టును ప్రారంభించుకుంటుంటే కోర్టులో కేసులు వేసి అడ్డుపడుతున్నారని సీఎం విమర్శించారు. మక్తల్ నారాయణ పేట కొడంగ ల్ ఎత్తిపోతల పథకం భూసేకరణలో ఎకరాకు 14 లక్షలు సరిపోవడం లేదని మంత్రి శ్రీహరి వచ్చి అడిగి ఎకరాకు 18 లక్షలు ఆశిస్తున్నారని చెబితే తాను ఎకరాకు 20 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపా రుఇప్పుడు 96 శాతం రైతులు ఒప్పుకుని భూములు ఇస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షా 15 వేల ఎకరాలకు నికర జలాలను వాడుకునే అవకాశం ఉందని, నా జీవితంలో మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభం కావడం గొప్ప సంతోషం అన్నారు. రెండేళ్ల లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయక పోతే వీపు విమానం మోత అవుతుందని దండు,గుంపులు కట్టి పనులు చేయించుకోవాలన్నారు.ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం..వడ్డించేది నేనే... ఈ ప్రాంతాన్ని పాడి పంటలతో నింపి దేశానికి ఆదర్శంగా తయా రు చేయాలి. ఇరిగేషన్ ఒక్కటే కాదు ఎడ్యుకేషన్ కూడా ప్రాధాన్యత ఇస్తున్నాం. పేదోడి బిడ్డకు విద్య అందించాలని ప్రతీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేసి, ఒక్కో స్కూల్ కు రూ. 200 కోట్లు కేటాయించామని తెలిపా రు. 14 నియోజకవర్గాలకు ఆ స్కూల్స్ ఇ చ్చామని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో కావలసిన కోర్సులు, కాలేజీలను మంజూరు చేసుకున్నాం. ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చి జిల్లాను రాష్ట్రం, దే శానికి ఆదర్శంగా నిలుపుతామని తెలిపారు. తెలంగాణ రోల్ మోడల్‌గా.. తెలంగాణను అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.15 కోట్ల వ్యయంతో ఆత్మకూరు నగర అభివృద్ధి పనులకు, రూ.15 కోట్ల వ్యయంతో అమరచింత నగర అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారుఅదే విధంగా ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ.22 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటరు భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పీజేపీ క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్, అర్చకులు పూర్ణకుంభంతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.కార్యక్రమంలో మంత్రులతో పాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు గ మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర స్పోర్టట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్పీ డి. సునీత,ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ పాల్గొన్నారు.

## 18 నెలల్లో రూ.50 వేల కోట్లు

మొదటి పేజీ తరువాయి

ఎలా ఉన్నారు.. ఏం కావాలిఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గోపీనాథపట్నంలో కిడ్నీ వ్యాధిగ్రస్థురాలు గుడ్ల నాగలక్ష్మికి పింఛను అందించి, కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబగోదావరి పుష్కరాల కన్నా ముందే 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు సాకారమైతే గోదావరి జిల్లాల్లో నీటి ఎద్దడి ఉండదని పేర్కొన్నారు. నిలిచిపోయిన చింతలపూడి ఎత్తిపోతల పథకం పనుల్ని పూర్తిచేసి పోలవరం కుడికాలువ ద్వారా మెట్ట ప్రాంతానికి నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. 'దేశంలో సామాజిక పింఛన్లు ఏపీలోనే అధికంగా ఇస్తున్నాం. ఐదేళ్లలో ఒక్క పింఛన్లకే రూ.1.65 లక్షల కోట్లు వెచ్చిస్తున్నాం. గత 18 నెలల్లో రూ.50 వేల కోట్లు పంపిణీ చేశాం' అని చెప్పారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గోపీనాథపట్నంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తొలుత మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న గుడ్ల నాగలక్ష్మి ఇంటికి వెళ్లి రూ.10 వేల పింఛను అందజేసి ఆమె ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. అనంతరం నల్లమాడు ప్రజావేదిక వద్దకు చేరుకుని, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే.రైతులు ప్రత్యామ్నాయ పంటలకు మళ్లాలి. వాణిజ్య పంట ఆయిల్‌పామ్‌ను 1984లో ఎన్టీఆర్ పరిచయం చేశాక ఇప్పుడది లాభసాటి సేద్యమైంది. నిపుణుల సూచనలు పాటిస్తూ, ఆధునిక, సాంకేతిక పద్ధతులు తెలుసుకోవాలి. డ్రోన్లు వాడి ఖర్చు తగ్గించుకోవాలి. లాభసాటి సాగుపై ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలపై ఈ నెల 3న ప్రతి నియోజకవర్గంలో రైతులకు అవగాహన కల్పిస్తాం. ఆ రోజు వ్యవసాయంపై జరిగే ప్రత్యేక చర్చలకు హాజరు కావాలి. కొల్లేరు సమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. నిరుద్యోగ నిర్మూలన ప్రణాళికలో భాగంగా ఇంటికో పారిశ్రామికవేత్త, ఇంటికో ఉద్యోగం లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో ఉద్యోగమేళాలు నిర్వహిస్తున్నాం. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న హామీకి కట్టుబడ్డాం. విశాఖ సీఐఐ సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకురాగా, ఇప్పటికే రూ.8 లక్షల కోట్లకు ఆమోదం తెలిపాం. ఈ పరిశ్రమలు స్థాపిస్తే, లక్షల్లో ఉద్యోగాలొస్తాయి. ఏలూరుతో పాటు కోస్తా జిల్లాల్లో ఆక్వాకల్చర్,

# హిల్ట్‌తో దోపిడీ

హైదరాబాద్,: హైదరాబాద్‌లోని అత్యంత విలువైన 9,292 ఎకరాల పారిశ్రామిక భూములను కారుచౌకగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్ పాలసీ నెం.27)ని తక్షణమే నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీజేపీ కోరింది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో బీజేపీ నాయకుల బృందం గవర్నర్‌ను సోమవారం కలిసి ఫిర్యాదు చేసింది.

ఈ పాలసీ ప్రకారం ఓఆర్ఆర్ పరిధిలోని 22 ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లోని 9,292 ఎకరాల భూమి మల్టీ-పర్పస్ యూజ్‌కి మార్చబడుతుందని, దాంతో ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని ఫిర్యాదులో బీజే పీ పేర్కొంది. మార్కెట్ విలువకు తక్కువగా 30 శాతం నుంచి 50 ఎస్ఆర్ రేట్లే విధించడంతో ప్రైవేట్ రియల్టర్స్ నెట్‌వర్క్‌కు భూములు తక్కువ ధరలో వెళ్ళే అవకాశాలు ఉన్నాయని తెలిపిందిఇది అతిపెద్ద కుంభకోణానికి తెరదీసే ప్రక్రియనేనని తెలిపింది. 50 నుంచి 60 సంవత్సరాల క్రితం స్థాపించబడిన అనేక పరిశ్రమలు వివిధ కారణాలతో మూసివేయబడ్డాయని, కొన్ని పరిశ్రమలు కాలుష్య కారకాల కేటగిరీలోకి వస్తాయని, 2013 జీవో నెం. 20 ప్రకారం వాటిని తరలించాల్సి ఉంటుందని ప్రభుత్వం కారణాలను చెబుతోందని ఫిర్యాదులో తెలిపిందిఈ కారణాలు సరైనవేనని అనిపించినా, నిశితంగా ప్రభుత్వ నిర్ణయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చేలా ప్రభుత్వ విధానం ఉందని పేర్కొంది. ప్రభుత్వంలోని కొందరు వ్యక్తులు ప్రభుత్వ సంపదను ప్రైవేట్ చేతుల్లోకి బదిలీ చేయడానికి కుట్ర పన్నారనే అనుమానం ఉందని తెలిపింది. దీని విలువ రూ.5 లక్షల కోట్లకుపైగా ఉంటుందని పే ర్కొందిఎస్ఆర్వో రేట్లలో 30 శాతం మాత్రమే చెల్లించి భూములను కన్వర్ట్ చేసుకునే విధానం వేల కోట్ల రూపాయల ప్రజా సంపదను కోల్పోయేలా చేస్తోందని తెలిపింది. ఈ పాలసీ వల్ల వేలాది మంది కార్మి కులు ఉపాధి కోల్పోవడంతో పాటు, రైతులకు తీవ్ర నష్టం జరిగే తీవ్రమైన పరిణా మాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని పేర్కొందిపారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామమాత్రపు ధరలకు భూములను కేటాయిం చిందని తెలిపింది. గత దశాబ్దకాలంలో హైదరాబాద్ అంతటా భూమి ధరలు బాగా పెరిగినప్పటికీ అతి తక్కువ ధరలకు వాటిని ప్రభుత్వం ధారాదత్తం చేయాలని చూస్తోందని బీజేపీ విమర్శించింది ఉదాహరణకు నాలుగు రోజుల క్రితం హెచ్ఎండీఏ వేలంలో ఒక ఎకరం భూమి రూ.151 కోట్ల కు అమ్ముడైందని, ప్రస్తుత మార్కెట్ ప్ర కారం ఈ ప్రాంతాల్లోని పారిశ్రామిక భూ ముల విలువ ఎకరానికి సుమారు. రూ.65 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వం ఈ 9,292 ఎకరాలను మార్కెట్ రేటుకు కట్టబెడితే అది రూ.6 లక్షల కోట్లు పైగా ఉంటుందని ఫిర్యాదులో తెలిపింఇలా కాకుండా ఎస్ఆర్ విలువలో కేవలం 30 శాతం రేట్లతో ప్రైవేట్ వ్య క్తులకు మార్పిడి చేయడంతో ప్రైవేట్ రియల్టర్లకు ప్రభుత్వం తక్కువ ధరలకు విలువైన భూమిని ఇచ్చినట్లవుతుందని, ఇది దోపిడీ చేయడమేనని తెలిపింది. గవర్నర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతం రావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్, బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్, జీహెచ్ఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాధా ధీరజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులోని ప్రధాన డిమాండ్స్..

1.హిల్ట్ పాలసీ కోసం తీసుకొచ్చిన జీవో నెం.27ను రద్దు చేయాలి2.హిల్ట్‌పై రిటైర్డ్ హైకోర్టు జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలి3.ప్రభుత్వం తీసుకు వచ్చిన ల్యాండ్ పాలసీని పరిశీలించాలి4.కాలుష్య కారక పరిశ్రమల స్టేటస్‌ను పరిశీలించాలి5.ఆయా పరిశ్రమలలో పనిచేసే కార్మికులపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలి6.రైతుల చేతిలో ఉన్న వ్యవసాయ భూములు కూడా మల్టీ పర్పస్ కోసం వినియోగించేలా కన్వర్షన్‌కు అనుమతి ఇవ్వాలి7న మహాధర్నా -హిల్ట్ పాలసీ, మున్సిపాలిటీల విలీనంపై బీజేపీ పోర-బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రాహిల్ట్ పాలసీ, జీహెచ్ఎంసీలో 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను విలీనం చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఈ నెల 7వ తేదీన ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను చేపట్టనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు తెలిపారు. హిల్ట్ పాలసీని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డితోపాటు ఇతర నేతలతో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాంచందర్ రావు సోమవారం కలిసి ఫిర్యాదు చేశారుఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా..? అని ప్రశ్నించారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎలా లక్షల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరతీసిందో, ఈ హిల్ట్ పాలసీ వల్ల రాష్ట్ర ఖజానాకు ఎలాంటి భారీ నష్టం జరుగుతుందో గవర్నర్‌కు వివరించామన్నారు. డిసెంబర్ 7వ తేదీన బీజేపీ ఆధ్వర్యంలో జరగబోయే నిరసన దీక్షలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలి


### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 01,తరంగాలు: ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నిర్వాహకులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఎన్ని ట్రక్కులు మిల్లులకు వెళ్లాయని, ఓపిఎంఎస్ ద్వారా ఎంతమంది రైతుల వివరాలను ఎంట్రీ చేశారని, గత సీజన్లో ఎంత ధాన్యం కొనుగోలు చేశారని, ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ధాన్యానికి సంబంధించిన ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రక్ సీట్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఓపిఎంఎస్ లో ధాన్యము విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేసి వారి ఖాతాలో డబ్బులు పడే విధంగా చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం దేవానంద్, సీసీ శ్రీనివాస్, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు , రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

### అభివృద్ధిని విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కార్



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 01,తరంగాలు :మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్లే ప్రజలు నేడు మంచి రోజులు చూశారని, ఇలాంటి పాలన మరల రావాలంటే బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ అకినపెల్లి లింగయ్య,నాయకులు కోడెపాక బాబులు, చెన్న గణేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి చల్లా ధర్మారెడ్డి గారు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ధర్మారెడ్డి మాట్లాడుతూ అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరిస్తోందని, దోపిడీ మరియు స్కాంలకే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యతనిస్తున్నదని ఆరోపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీచేస్తున్న అభ్యర్థులందరిని భారీ మెజారిటీలతో గెలిపించి కేసీఆర్‌కు, అలాగే తెలంగాణ భవిష్యత్‌కు బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ మాయమాటలకు మరోసారి మోసపోవద్దని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ అనితా రెడ్డి సేవలు ఇంటర్నేషనల్

## మనం బుక్స్ ఆఫ్ రికార్డ్స్ -2025 లో స్థానం



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 01,తరంగాలు: అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు మరియు వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి కి ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ వారి నుండి ఇంటర్నేషనల్ మనం బుక్స్ ఆఫ్ రికార్డు-2025 సర్టిఫికేట్ లభించింది, అత్యధిక సామాజిక కార్యక్రమాలు, ప్రపంచ శాంతి కోసం మరియు దేశభక్తి పెంపొందించే ఎన్నో రకాలుగా కార్యక్రమాలు చేయడం, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఉంటే కలిగే లాభాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించడం అలాగే తన స్వంత పిల్లలకే కాక గత 30 సంవత్సరాలుగా అనాధ పిల్లలకు, మానసిక శారీరక దివ్యాంగులకు అమ్మ ప్రేమ ని అందిస్తు వారి ని స్వంత కర్చులతో చదివిస్తూ కావలసిన బాగోగులు చూస్తూ , దివ్యాంగులను, పిల్లలను వృద్దులను, మహిళలను ఆదరిస్తుండడం, వారి అభివృద్ధి కి సహకరించి,చేయుత నిస్తుండడం తో వారి అత్యుత్తమ సేవలను గుర్తించి ఈ అవార్డు సర్టిఫికేట్ కి ఎంపిక చేసామని, ఇంటర్నేషనల్ మనం బుక్స్ ఆఫ్ రికార్డ్స్ లో అనితా రెడ్డి సేవలకు స్థానం కల్పించామని మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి తెలియజేసారు.డాక్టర్ అనితా రెడ్డి ఎందరికో స్ఫూర్తి గా నిలుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఈ సర్టిఫికేట్ లభించినందుకు సంతోషంగా ఉందని, ఇంటర్నేషనల్ మనం బుక్స్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం ఊహించలేదని చాలా ఆనందంగా ఉందని అలాగే మరింత బాధ్యత పెంచిందని, ఇక ముందు కూడా అవసరార్ధులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు , మా సేవా కార్యక్రమాలలో ఆర్భాటాలకు, అట్టహాసాలకు స్థానం ఉండదని స్వచ్ఛమైన సేవలే అవసరార్ధులకు అందిస్తామని అందుకే ఈ గుర్తింపు లభించిందని ఇకముందు కూడా దీనిని నిలబెట్టుకునే సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.

## ఎస్ఐఆర్‌పై దద్దరిల్లిన పార్లమెంటు

మొదటి పేజి తరువాయి

సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. అందుకు ప్రభుత్వం తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. 'ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదు. ప్రశ్నోత్తరాలకు ప్రతిపక్షాలు సహకరించాలి' అని స్పీకర్ అన్నారు. దీంతో ప్రారంభమైన నిమిషాల వ్యవధిలోనే 12 గంటలకు సభను వాయిదా వేశారు.తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్యే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పలు బిల్లులను ప్రవేశపెట్టారు. 2025 సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లును మంత్రి ప్రవేశపెట్టారు. 1944 నాటి సెంట్రల్ ఎక్సైజ్ బిల్లును సవరించనున్నట్లు వెల్లడించారు. హెల్త్ సెక్యూరిటీ, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లును కూడా మంత్రి ప్రవేశపెట్టారు. జాతీయ భద్రత, ప్రజారోగ్యం కోసం నిధులను పెంచాలని కోరుతూ బిల్లును రూపొందించారు. మణిపూర్‌కు చెందిన జిఎస్‌టి సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఎస్ఐఆర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనంటూ ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. దీంతో మధ్యాహ్నం 2 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం ప్రారంభమైన సభలో మణిపూర్‌కు చెందిన జిఎస్‌టి సవరణ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. ఆ తరువాత సభను మంగళవారానికి వాయిదా వేశారు.

**రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్**

రాజ్యసభలో కూడా ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశాన్ని లేవనెత్తాయి. చర్చ జరపాలంటూ ప్రతిపక్షాలు చేసిన డిమాండ్‌ను ప్రభుత్వం తిరస్కరించడంతో వాకౌట్ చేశాయి. ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ రాజ్యసభ ఛైర్మన్‌గా తొలిసారి బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఆయనను సభ స్వాగతించింది. మధ్యాహ్నం తరువాత సభ తిరిగి ప్రారంభమైనప్పుడు, ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. ఎస్ఐఆర్ అంశంపై ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నాయని, చర్చకు అనుమతించాల్సిందేనని రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు.

**చర్చ జరగాలి : జాన్ బ్రిట్టాస్**

ప్రభుత్వం అత్యవసర చర్చకు సిద్ధంగా ఉండాలని సిపిఎం రాజ్యసభ నాయకుడు జాన్ బ్రిట్టాస్ స్పష్టం చేశారు. 'చర్చను ఎవరైనా నిర్వహించవచ్చు. ప్రభుత్వం దానిని నిర్ణయించాలి. కావాలనుకుంటే, ఎన్నికల సంస్కరణలపై చర్చిద్దాం. ఈ సందర్భంలోనైనా చర్చకు సిద్ధం కావాలి. సమయం నిర్ణయించాలి' అని జాన్ బ్రిట్టాస్ పేర్కొన్నారు. చర్చకు ప్రభుత్వం సిద్ధం కాకపోవడంతో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఛైర్మన్ స్థానంలో ఆశీనులైన రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన మల్లికార్జున ఖర్గే మాజీ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ విషయాన్ని ప్రస్తావించారు. ఆయనకు సరైన రీతిలో వీడ్కోలు దక్కలేదని, దీనిపట్ల బాధగా ఉందని వ్యాఖ్యానించారు. ధన్‌కర్ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. దీనిపై మంత్రి కిరణ్‌రిజిజు స్పందిస్తూ.. ధన్‌ఖర్ రాజీనామా ఒక పవిత్ర సందర్భమని చెప్పుకొచ్చారు.

**ప్రతిపక్షాలను అవమానించిన మోడీ!**

సమావేశానికి ముందు మీడియాతో ప్రధాని మోడీ ప్రతిపక్షాలను అవమానించే విధంగా మాట్లాడారు. 'నాటకం ఆడాలనుకునే వారు అలా చేయవచ్చు, కానీ ఇక్కడ నాటకం అవసరం లేదు. నినాదాలు కాదు, విధానాలు గెలవాలి. ఓటమి వల్ల కలిగే భయాందోళన చర్చకు ఆధారం కాకూడదు. ప్రజల అంచనాలకు అనుగుణంగా వ్యవహరించాలి. మన బాధ్యతను నెరవేర్చాలి' అని మోడీ అన్నారు. ఆయన వ్యాఖ్యలను ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఎస్ఐఆర్‌తో పాటు, ప్రతిపక్ష పార్టీలు కూడా లేబర్ కోడ్స్, ఢిల్లీ పేలుళ్లు, ఢిల్లీ కాలుష్యం వంటి అంశాలపై అత్యవసర చర్చలు జరపాలని డిమాండ్ చేశాయి.

**తీవ్రమైన అంశాలపై చర్చ కోరితే**

**డ్రామా ఎలా అవుతుంది..? : ప్రియాంకా గాంధీ**

చట్టసభల్లో డ్రామాలు ఆడొద్దని, టిప్స్ ఇస్తానని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా గాంధీ వాద్రా స్పందించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఢిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె అన్నారు. ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, ఎస్ఐఆర్, కాలుష్యం వంటివి తీవ్రమైన అంశాలని, వాటిపై చర్చ లేకపోతే పార్లమెంట్ దేనికి..? అని ఆమె ప్రశ్నించారు. ఆయా అంశాలపై మాట్లాడటమేమీ డ్రామా కాదని, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా? అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలపై చర్చించడానికి బదులు మరోసారి నాటకీయ ప్రసంగం చేశారని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ఎంపి రేణుకా చౌదరి శీతాకాల సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌కు వచ్చే క్రమంలో ఓ వీధి కుక్కను తన కారులో తీసుకురావడంపై వివాదం నెలకొంది

### ధర్మసాగర్ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 01,తరంగాలు: ధర్మసాగర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారనామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్మసాగర్, రాపాకపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్న కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని, నిన్న ఆదివారం రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్, రిజర్వేషన్ల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో పెట్టారా అని ఎంపీడీవో అనిల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అతికించిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ రోల్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో అనిల్ కుమార్ లతో కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లకు విడివిడిగా ఫైళ్ళను పెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెట్టిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ జాబితాను పెట్టారా లేదా అని ఎంపీడీవో పర్యవేక్షించాలన్నారుహెల్ప్ డెస్కుల ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు కావాల్సిన సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ సదానందం, ఎంపీవో సయ్యద్ అఫ్జల్ , రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వణికిస్తున్న'దిత్వా'



మొదటి పేజి తరువాయి

రోజూ కొనసాగింది. చిరుజల్లులు వదలకుండా కురుస్తూనే ఉన్నాయి. ఈదురుగాలులతో చలి తీవ్రత పెరిగింది. ఇళ్ల నుంచి జనం బయటకు రావడానికి బెంబేలెత్తుతున్నారు. తిరుమలలో యాత్రికులు గదులకే పరిమితమయ్యారు. విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి చిన్నపాటి వర్షాలు కురుస్తుండడంతో భోగాపురం మండలంలో కోసి ఉంచిన వరి పనలు తడిచి ముద్దయ్యాయి. ముక్కాం వద్ద సముద్రతీరం అల్లకల్లోలంగా మారింది. సముద్రంలో అలలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి. కెరటాలు ఉధృతంగా రావడంతో సముద్రతీరం కోతకు గురైంది. సముద్రం అల్లకల్లోలంగా ఉండడంతో మత్స్యకారులు ఇంటికే పరిమితమయ్యారు. ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం 8.30 గంటలకు నెల్లూరు జిల్లా కావలిలో 123.2 మిల్లీమీటర్లు, జలదంకిలో 92.8 మిల్లీమీటర్లు, బోగోలులో 74.8, బుచ్చిరెడ్డిపాలెంలో 62.3, దగదర్తిలో 62.2, సంగంలో 61.8, ఆత్మకూరులో 59.3, పొదలకూరులో 58, అనుమసముద్రంపేటలో 57.2, కొడవలూరులో 53.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం నెల్లూరు జిల్లా కొడవలూరులో 38.7 మిల్లీమీటర్లు, నెల్లూరులో 36.7, తిరుపతి జిల్లా తడలో 33.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. ఎల్ఎన్.పేట, బూర్జ మండలం కొల్లివలస, ఆమదాలవలస, శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో 1.5 మిల్లీమీటర్లు, లావేరులో ఒక మిల్లీమీటరు, సరుబుజ్జిలి మండలం విజయరాంపురం, రణస్థలం మండలం గరికపాలెంలో 0.75 మిల్లీమీటర్లు, పలాస, మందస మండలం హరిపురం, పైడిభీమవరంలో 0.25 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారునేడు ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలదిత్వా తుపాన్ సోమవారం సాయంత్రానికి చెన్నరుకి 50 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 130 కిలోమీటర్లు, నెల్లూరుకు 200 కిలోమీటర్లు దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం తుపాన్ గంటకు పది కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. దీని ప్రభావం వల్ల దక్షిణ కోస్తా తీరం వెంబడి 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మంగళవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడుతోపాటు రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ సంస్థ పేర్కొంది.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



వరంగల్ ప్రతినిధి, 1 డిసెంబర్, తరంగాలు: ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజ్ గేటు నుండి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎంఏ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబా గారు, సెకండ్ అడిషనల్ జడ్జి/ డిస్టిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ సాయి కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఐఎంఏ హాల్లో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసికలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా వేదిక నలంకరించిన పెద్దలందరితో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పూర్వకాలంలో కుటుంబ వ్యవస్థ సమష్టిగా ఉండడం వలన ఆ కుటుంబంలోని సభ్యులు ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకునేవారని తెలిపారు. ఆధునిక కాలంలో మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వ్యక్తులు మత్తు పానీయాలకు డ్రగ్స్ కు అలవాటు పడి క్షనికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్ కు గురి అవుతున్నారని తెలిపారు. అందుకుగాను కుటుంబములోని పెద్దలు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనను గమనించి వారిని సక్రమ మార్గంలో పెంచాలని, సమాజానికి హానికలుగకుండా బాధ్యత వహించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించి వారిని సమాజంలో మంచి పౌరులుగా జీవించడానికి అందరూ సహకరించాలని కోరారుజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఎయిడ్స్ నియంత్రణ కొరకు ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగస్తులకు ఎన్జీవో సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించడం జరిగినదిఈ కార్యక్రమంజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ హరి చందర్ రెడ్డి ఎంజీఎం సూపరింటెండెంట్, డాక్టర్ లక్ష్మీదేసి కె ఎం ఆసుపత్రి సూపరింటెండెంట డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ విజయకుమార్ , డాక్టర్ ఉదయ్ రాజ్డాక్టర్ వంశీకృష్ణ, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజీజ్ అహ్మద్,పల్లె దావఖాన వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది, వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది డి పి ఎం సుధాకర్ డిఐఎస్ రామకృష్ణ ఎన్జీవోస్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, వర్ద్ ట్రక్కర్స్, వర్ద్ మైగ్రేట్స్, ఆర్ డి ఎం ఎం, మారి వరంగల్, మారి టు ,కరుణమిత్ర పీపుల్స్ సొసైటీ, లింకు వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, ఎంజీఎం విద్యార్థులు మొదలగువార పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి అన్నం బ్రహ్మారెడ్డి చేయూత



జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 01,(తరంగాలు): బాధిత కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి ఆర్థిక సాయం అందజేసి చేయూతనందించారు. మండలం లోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాపర్తి చంద్రయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి,స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి మృతుడిచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుజ్జరి రాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అన్నెపు అశోక్,చిట్టిమల్ల కృష్ణమూర్తి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్ ,నాయకులు చిలువేరు శివయ్య, మహమ్మద్ అజ్మియా,గద్ద కొమురయ్య, మహమ్మద్ షరీఫ్, కసిరబోయిన రాజు, దిడ్డి రాజహంస తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు



నల్గొండ ఆర్సీ, డిసెంబర్ 1,తరంగాలు: మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ నల్గొండ,ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3న పురస్కరించుకొని ఈరోజు 18 సంవత్సరాలు లోబడిన విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, డివైస్ ఓ అక్బర్ అలీ,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి విమల పాల్గొని ప్రసంగించడం జరిగింది. జిల్లా స్థాయిలోని గెలుపొందిన జిల్లాస్థాయి క్రీడా పోటీ విజేతలు రాష్ట్రస్థాయికి డిసెంబర్ 5వ తేదీన జరిగేటటువంటి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిని కె.వి కృష్ణవేణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేపు డిసెంబర్ 3న 18 సంవత్సరాలు పైబడిన మరియు 54 ఏళ్లు లోబడిన దివ్యాంగ యువతి యువకులకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుంది. కావున దివ్యంగా సోదరి సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఆమె అన్నారు.

ఏఏఏఏ

# కేసముద్రంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 01, తరంగాలు: బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కేసముద్రం మండలంలో నామినేషన్ వేసినటువంటి సర్పంచ్ అభ్యర్థులు,వార్డ్ సభ్యుల అభ్యర్థులు,గ్రామ ఇంచార్జీలు,గ్రామ నాయకులతో ఘనంగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుంది. గడపగడపకు మన నాయకులు, కార్యకర్తలు తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారని. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేష్,శ్రీనాథ్ రెడ్డి,నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, గుగులోత్ వీరు నాయక్,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, దుబ్బాకుల వెంకన్న, మోడెం రవీందర్ గౌడ్ ఘనపారపు రమేష్ ,తాజా,మాజీ ముఖ్య సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జీలు,మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శం గంట రవికుమార్ సేవలు

**సామాజిక సేవలో ముందుండడం అభినందనీయం-పేదలకు అండగా నిలుస్తున్న గంట రవికుమార్ ఫౌండేషన్**



వరంగల్ ప్రతినిధి,డిసెంబర్ 01,తరంగాలు :గంట రవికుమార్ ఫౌండేషన్ పేరుతో గంట రవికుమార్ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు.సోమవారం జీఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8,9,10 తరగతుల పేద, ఉత్తమ విద్యార్థులకు ఉచిత ట్యూషన్ తరగతులను శివనగర్‌లోని గోల్డెన్ ఓక్స్ స్కూల్‌లో ఘనంగా ప్రారంభించారుఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఫిజీషియన్ డా. పొన్నా దశరథం, సీనియర్ జర్నలిస్టు బుదారపు శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది నాయిని అనిల్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వైపు ప్రజా సేవ చేస్తూనే.. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గంట రవికుమార్‌కే సాధ్యమని కొనియాడారు. ఇటీవల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 528 మంది నిరుపేద విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజును చెల్లించడం గంట సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. అలాగే కరోనా సమయంలో ఎంతో మందికి ఆహారం, నిత్యావసర సరుకులు అందించారని గుర్తుచేశారు. వీటికితోడు ఏటా వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితుల బాగోగులు తెలుసుకోవడమే కాకుండా వారికి ఆహార పొట్లాలు అందిస్తున్నారని కొనియాడారు. వీటికితోడు అతితక్కువ ఫీజులతోనే సత్యం కంప్యూటర్‌లో పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి కల్పన అందిస్తున్న ఘనత గంట రవికుమార్‌కే దక్కిందన్నారు. ఏటా వందలాది యువకులను మోటివేషన్ చేస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎంతో మందికి ప్రాణదాతగా గంట రవికుమార్ ఫౌండేషన్ నిలిచిందని కీర్తించారు. ప్రజా సేవతోనే ఆనందం: గంట రవికుమాంప్రజా సేవ చేయడంలోనే తనకు ఎంతో ఆనందం ఉందని సత్యం కంప్యూటర్స్ సంస్థల అధినేత, జీఆర్కే ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. మా ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం అందించడం ముఖ్య ఉద్దేశం. తన తల్లిదండ్రులు సూచించిన బాటలోనే నడుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్టు వెల్లడించారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఇంటింటికి వెళ్లి ఆహార, నిత్యావసర సరుకులు అందించామన్నారు. ఏటా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ పెద్దఎత్తున రక్తసేరణ చేయడం తనకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇస్తోందన్నారు. తాను రాజకీయాల్లో నిత్యం బిజీగా ఉన్నా సామాజిక సేవ చేయడమంటేనే ఎంతో ఇష్టమన్నారు. అవసరమైన వారికి ఎప్పటికీ తన వంతు సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో శివనగర్ ప్రముఖులు మాజీ కౌన్సిలర్ కోటమ్మ, గజ్జెల లింగమూర్తి, గిరిప్రసాద్, రాంమూర్తి, వైట్ల గణేష్, గంట రవికుమార్ ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్, విక్రమ్,సామల శ్రీనివాస్, వేణు, సునీల్, సతీష్, రంజిత్, కిషోర్, సురేష్, రాజ్ కుమార్, సందీప్, నాగరాజు, రాజు, శరత్ , శ్రవణ్, భాస్కర్ మరియు స్థానికలు, విద్యార్థి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకు తావు ఉండకూడదు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





నల్లబెల్లి, 1 డిసెంబర్,తరంగాలు: నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని,తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారదసూచించారు.నల్లబెల్లి క్లస్టర్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం నల్లబెల్లిలోని పోలింగ్ కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించారు. సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలను నామ పత్రాలు స్వీకరణ ప్రక్రియను ఆమె పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి తో మాట్లాడి దరఖాస్తుల సంఖ్య తెలుసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ఇబ్బందులు ఉంటే హెల్ప్ డిస్క్ సాయం తీసుకోవాలని దరఖాస్తుదారులకు సూచించారు. ఎన్నికల నిబంధన కచ్చితంగా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి,ఆర్డీవో ఉమారాణి, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శుభానివాస్, ఎంపీ ఓ, నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ ,పంచాయతీ సెక్రెటరీ, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి



నల్గొండ ఆర్సీ, డిసెంబర్ 01,తరంగాలు: గ్రామపంచాయతీ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు నియోగించుకుంటకు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి లోబడి నడుచుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన పెద్దవూర, హాలియా,పులిమామిడి గ్రామాలలోని ప్రజలకు ఎన్నికల నిబంధనల పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీలో ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి విభేదాలకు పోకుండా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఎన్నికలు వచ్చిపోతుంటాయి గ్రామంలో ఉండాల్సినవి ప్రజలు,కావున ప్రజలు అందరూ కలిసి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుటకు దూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రశాంతగా ఓటు వినియోగించుకొని వెళ్లాలని అన్నారు. గత ఎన్నికల్లో గొడవలు సృష్టించే వారిని ఇప్పటికే బైండవ చేయడం జరిగిందని వారి పై ప్రత్యేక నిఘా ఏర్పటు చేశామని అన్నారు. మళ్ళీ గొడవలకు కారకులు అయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో నగదు, మద్యం,ఉచిత పంపిణీలు లాంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే మధ్యం,నగదు ఉచితాలు పంపిణి చేయకూడని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారుప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి కోరారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డియస్పి రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీష్ రెడ్డి, హాలియా ఎస్. ఐ సాయి ప్రశాంత్,పెద్దవూర ఎస్.ఐ ప్రసాద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

**లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలి**
**మంత్రి గడ్డం వివేక్**



హైదరాబాద్, డిసెంబర్ 01,తరంగాలు : వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను అమలు చేయవద్దని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జే ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు బి రాజశేఖర్, గుడిగ రఘు, పి రాధిక, స్టేట్ ఇ సి మెంబర్ మణిమాల, నాయకులు మేకల కృష్ణ తదితరులు సోమవారం హైదరాబాద్ లోకార్మిక ఉపాధి కల్పన శాఖా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిశారు. లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని టి డబ్ల్యు జె ఎఫ్ నాయకులు మంత్రిని కోరారు. జర్నలిస్ట్ యాక్సిడెంట్ పాలసీని పునరుద్ధరించాలని, త్రైపాక్షిక కమిటీ నియమించాలని, కమిటీ లో హెచ్ యూ జే కి ప్రాతినిధ్యం ఇవ్వాలని, కనీస వేతనాల జీవో సవరించాలని, రాత్రి వేళ మహిళా జర్నలిస్టులకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈమేరకు టి డబ్ల్యు జె ఎఫ్ బృందం మంత్రికి వినతి పత్రం అందజేసింది.మంత్రి స్పందిస్తూ, త్వరలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామ న్నారు. కార్మిక శాఖ పరిధిలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి వివేక్ టి డబ్ల్యూ జే ఎఫ్ బృందానికి హామీ ఇచ్చారు.

## మహా పడిపూజలో పాల్గొన్న ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రపురం, డిసెంబర్ 1 :శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ ఓల్ ఎంఐజీ కాలనీ పొచ్చమ్మ దేవాలయం సమీపంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో పటాన్చేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ సింధు పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పూజలు భక్తులలో ఆధ్యాత్మిక శాంతిని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇటువంటి భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అయ్యప్పను కొలిచారు.

# అంకితభావంతో విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 01,తరంగాలు : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో నియమించిన నోడల్ అధికారుల పనితీరు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన ఎం సి సి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి ఎం సి తదితర నోడల్ అధికారులు వారికి కేటకేటాయించిన విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ప్రత్యేకంగా సూచించారు. మొదటి విడత నామినేషన్లు పూర్తి అయి స్క్రూటీని జరుగుతుందని, అదేవిధంగా రెండో విడత నామినేషన్లు మొదలైనవని, ఎన్నికల ప్రక్రియ అంతయు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్లో నోడల్ పాయింట్లవారిగా డ్యూటీలో కేటాయించిన సిబ్బంది కలెక్టరేట్లో వారి వారి ఎన్నికల విధులు నిర్వహించేందుకు కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాట్లు చేయడమైనదని, ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమిషన్ కి అందించవలసిన రోజువారి నివేదికలు అందించాలని ఈ సందర్భంగా నోడల్ అధికారులకు సూచించారు. జిల్లాలో మూడు విడతలుగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ మరియు వార్డ్ మెంబర్ల రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియ అంతయు డిసెంబర్ 17 వరకు కొనసాగుతుందని ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు నిరంతరం సంసిద్ధంగా ఉంట ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిపిఓ కల్పన సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు మరియు సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### మెదక్ లో జరిగే సిఐటియు
# 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్.01, తరంగాలు:సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని దన్నసరి లో సిఐటియు అనుబంధ హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర మహాసభల పోస్టర్న్ ఆవిష్కరించడం అయినది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం బీహార్ ఎలక్షన్ లో గెలిచిన అనంతరం ఏకపక్ష నిర్ణయాలతో దేశంలోని కార్మిక వర్గాన్ని విచ్చిన్నం చేస్తూ, కార్మికుల శ్రమ దోపిడిని కార్పొరేట్లకు దోచిపెట్టడానికి అడ్డదారిలో తెచ్చిన నాలుగు లేబర్ కోడులను తక్షణమే విరమించుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయవద్దన్నారు. 2025 డిసెంబర్ 7 ,8 ,9 తేదీలలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సభాధ్యక్షతన మెదక్ లో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ మండల అధ్యక్షులు కేశ బోయిన సంపత్ పయ్యావుల కొమురయ్య రాజు రవి తండ వీరన్న సారంగం నానబాల అశోక్ అనిల్ గడ్డం వెంకన్న జానీ తార కొండ లక్ష్మి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా సంక్షేమ అధికారి ఎం. సభిత**



మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్.01,తరంగాలు: మహబూబాబాద్ జిల్లా గిరిజన భవనంలో డిసెంబర్ మూడో తారీఖున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించనున్నారని. ఈ సందర్భంగా మానవ హక్కులు, దివ్యాంగుల శ్రేయస్సు మరియు సామాజిక సంక్షేమానికి సంబంధించి వివిధ కార్యక్రమాలు నిర్వహించబడునని జిల్లా సంక్షేమ అధికారి ఎం. సభిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని దివ్యాంగ సంఘాల, అసోసియేషన్స్ ప్రతినిధులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా లోని సమస్త దివ్యాంగులు మరియు ప్రజలు కలిసి రావాలని, దివ్యాంగుల పట్ల గౌరవం మరియు ప్రేమను పెంపొందించే సంకల్పంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే కందాళ
## సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు .



పాలేరు ఆర్సీ,01 డిసెంబర్ (తరంగాలు) : మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. కూసుమంచి మండలంలోని కొత్తూరు, కోక్యాతండా గ్రామాలలో పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు పునాది బీఆర్ఎస్ పార్టీతోనే నని అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి మోసం చేసిందని, అందుకు నిదర్శనం నేటి చేరికలన్నారు. ఈ సందర్భంగా కందాళ సమక్షంలో కొత్తూరు గ్రామంనుంచి లొడిగ వెంకటరమణ, బజ్జూరి ఉపేందర్ రెడ్డి, రమణారెడ్డి, నక్క గోపి, పమ్మి ఉపేంద్రాచారి, ముస్కుల మాధవ్ రెడ్డి, ఇరండి నవీన్, బాణోత్ ప్రసాద్, కిరణ్, జాల శ్రీకాంత్ లను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కోక్యాతండా నుంచి పాండ్యానాయక్, బాబూరావు, శంకర్, రవి, మహేష్, నరేష్, ఉపేందర్, నాగేశ్వరరావు, తదితరులు పార్టీలో చేరారు. ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండదండలు ఉంటాయని కందాళ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వేముల వీరయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా




రణస్థలం డిసెంబర్.01, తరంగాలు: లావేరు మండలం గుమడాం పం చాయతీ గుమడాం గ్రామంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అమౌంట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ ఎచ్చెర్ల నియోజకవర్గం టీడీపి నాయకులు, లావేరు మండల టీడీపి అధ్యక్షులు ముప్పిడి సురేష్ ,గుమడాం పంచాయతీ కూటమి సీని యర్ నాయకులు మజ్జి రామమూర్తి ,టీడీపి సీనియర్ నాయకులు గొర్లె శ్రీనివాసరావు ,ముల్లు సాయి, లావేరు ఎమ్మార్వో ,ఎంపీడీఓ గారు,స్థానిక కూటమి నాయకులు మజ్జి సత్యం, ముప్పిడి వెంకటేశ్వర్లు, ముప్పిడి దుర్గారావు, నాగం వెంకటరావు,యాలాల గోవింద, ఉంగరాల గోవింద,గంధవరపు సూర్యారావు,యాలాల ప్రసాదరావు, గుండు అప్పారావు, జగ్గరోతు బంగారి నాయు డు,వాల్లే రమణ, గులివెందల రామునాయుడు, కెల్ల సత్యం, గులి వెందల తవిటినాయుడు, దుర్గాసి రాంబాబు, నాగం ముఖలింగం, పల్లంటి అప్పారావు, గుండు ఆదినారాయణ, గుండు చిన్నారావు, చెట్టిపల్లి సత్యం, డీలర్ వంశీ, ముప్పిడి సూర్యనారాయణ, గంగుల నీలకంఠం, యాలాల పెద గోవింద, పల్లంటి అప్పారావు, ఉంగ`రాల గాంధీ, నాగం సింహాచలం, యాలాల రాము లక్ష్మణ బ్రదర్స్, గొర్సిపూడి లక్ష్మణరావు, పిసిని రామునాయుడు, గొర్లె భువనేశ్, జగ్గరోతు రమణ, జగ్గరోతు నచ్చయ్య అప్పలనాయుడు, జగ్గ రోతు రామస్వామి, గొర్లె జోగినాయుడు, జగ్గరోతు రాంబాబు, గొర్లె రామస్వామి, జగ్గరోతు అప్పలనాయుడు, ఇజ్జురోతు బ్రహ్మ, బోనెల జట్లారావు, అదపాక ధర్మారావు,మీసాల రమణ, వండానా మోహన్,జగ్గరోతు నారాయణరావు, జగ్గరోతు సింహాచలం, జగ్గరోతు దుర్గా ప్రసాద్, ఇప్పిలి జగదీష్,కెల్ల గోపాల్, జగ్గరోతు నారాయణరావు, మజ్జి లక్ష్మణరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ,వీర్వో శ్రీను, వెల్ఫేర్ అసిస్టెంట్ రామకృష్ణ,డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ రామసత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



వేపాడ డిసెంబర్.01,తరంగాలు: మండ లంలోని పాటూరు గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్ర మా న్ని అధికారులు శనివారం శాంతి యు తంగా, పారదర్శకంగా నిర్వహిం చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు బాధ్యతగా అందించే విధానంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అంద జేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బంది సమన్వయంతో ఈ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.పెన్షన్ పొందిన లబ్ధిదారులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో ఎటువంటి అంతరాయం లేకుండా కార్యక్రమం సక్రమంగా ముగిసిందని అధికారులు తెలిపారు.

## పాతపట్నం గిరిజన ప్రాధమిక సహకార సంఘము ఆఫీస్ సందర్శన - నిమ్మల నిబ్రమ్



మెలియాపుట్టి డిసెంబర్.01,తరంగాలు: ఆంధ్రప్రదేశ్ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మల నిబ్రమ్ ను పాతపట్నం లో ఉన్న గిరిజన ప్రాధమిక సహకార సంఘము లో ఎన్ని జిసిసి బిల్డింగ్ మరియు ఎన్ని ఉత్పత్తులు సమగ్ర నివేదిక తీసుకుని అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది. మరి కొన్ని రోజుల్లో ఈ సమస్యలు పై స్థాయికి తీసుకుని వెళ్లి మార్పు జరిగేలా తగు చర్యలు చేయిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సలాసానా షణ్ముఖ రావు, గిరిజన సేన నాయకులు లక్ష్మీపురం కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 48వ వార్డులో కార్పొరేటర్ గంకల స్పెషల్ డ్రైవ్

కంచరపాలెం డిసెంబర్.01,తరంగాలు: జీవీఎంసీ 48వ వార్డులో విద్యుత్ సంబంధిత సమస్యలు, వీధి దీపాల సమస్యలు ఎక్కువయ్యాయని గత వారం రోజుల నుంచి 48వ వార్డ్ కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ పోరుబాట చేస్తున్నారు. ఈ విషయంపై పలువురు అధికారులకు వినతులు అందించి సమస్యలు పరిష్కారం చూపాలని కోరారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జీవీఎంసీ ఎలక్ట్రికల్ ఏఈ విజయ, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ తో కలిసి వార్డ్ అంతా కలిసి పర్యటించారు.వార్డులో ఇందిరా నగర్ -1,ఇందిరా నగర్ -2,ఇందిరా నగర్ -3,ఇందిరా నగర్ -4,ఇందిరా నగర్ -5,జవహర్ లాల్ నెహ్రూ నగర్, మహాత్మా గాంధీ నగర్, ఏఎస్ఆర్ కాలనీ, రాంజీ ఎస్టేట్, బాపూజీ నగర్, రామకృష్ణ నగర్, నీలకంఠ నగర్, శివలింగపురం, పల్నాటి కాలనీ, న్యూ శ్రీనివాస్ నగర్, శ్రీనివాస్ నగర్,జై భారత్ నగర్,ఎల్ బి నగర్,ఏఎస్ఆర్ నగర్ లో అధికారులతో కలిసి పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆరు మీటర్ల విద్యుత్ స్తంభాలు 38, 70%ఎఎ% వీధిదీపాలు 100, 45 ఎంఎం వీధి దీపాలు 100, రింగ్ పోల్స్ -6 అవసరం ఉందని గుర్తించారు. ఈ సందర్భంగా వార్డులో మౌలిక వసతులు విద్యుత్ సంబంధిత సమస్యలపై కావలసినటువంటి అవసరాలను గుర్తించి అధికారులకు అందించారు. వార్డు ప్రజలు వీధి దీపాలు వెలగగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొండవాలు ప్రాంతంలో చీకటి ప్రదేశం కావడంతో ప్రజలు ఇండ్లలో చిల్లర దొంగతనాలు జరుగుతున్నాయని ఈ విషయాలన్నింటినీ పరిశీలించి వార్డులో మౌలిక వసంతల కల్పనకు ప్రాధాన్యత సమకూర్చి వార్డులో వెలుగుల నింపాలని అధికారులను కోరారు. వార్డు ప్రజల సమస్యలపై పర్యటించి సమస్యలను గుర్తించిన జీవీఎంసీ ఎలక్ట్రికల్ ఏఈ విజయ, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ కు వార్డు ప్రజల తరపున



గంకల కవితా అప్పారావు యాదవ్ అభినందనలు తెలిపారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు. వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డు ప్రజలు పిర్యాదు పట్ల తక్షణమే చర్యలు చేపట్టి శ్రమిస్తున్న వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ఉన్నారు.

# ఐతంలో ఘనంగా గీత జయంతి



టెక్కలిడిసెంబర్.01,తరంగాలు: టెక్కలి సమీపంలోని ఐతం కళాశాలలో గీతా జయంతిని పురస్కరించుకుని ఘనమైన భగవద్గీత పారాయణోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలోని శ్రీ విజయ గణపతి ఆలయ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో నందిగాము మండలానికి చెందిన కాపుతెంబూరు గ్రామ భజన బృందం పాల్గొన్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. అధ్యాపకులు, వేదపండితులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పరవశంలో శ్లోకాలను పారాయణం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ భగవద్గీతలోని కర్తవ్య నిర్వహణ, ధైర్యం, ధర్మసంకల్పం, ఆత్మబలం వంటి శాశ్వత విలువలను స్మరించుకోవడం ద్వారా యువతలో సంస్కారం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ వాతావరణంలో విద్యార్థులు గానం చేసిన శ్లోకాలు, పారాయణ గుళికలు కార్యక్రమానికి ఆధ్యాత్మిక మహిమను చేకూర్చాయి.విద్యార్థులు, అధ్యాపకులు సమూహాలుగా కూర్చుని భక్తి శ్రద్ధలతో గీతా శ్లోకాలను ఆలపిస్తూ పాటుపడ్డారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న అధ్యాపకులు పారాయణానికి మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ భగవద్గీత బోధనలు కేవలం ధార్మిక గ్రంథంగా కాకుండా ప్రతి విద్యార్థి జీవితంలో మార్గదర్శకంగా నిలుస్తాయని, లక్ష్యసాధనలో స్థిరత్వం, మనశ్శాంతి, నీతినిబద్ధతను అందిస్తాయని చెప్పారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలకు సక్రమంగా స్పందించడం శ్లాఘనీయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా" ఎ ఎస్ శ్రీనివాసరావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా" ఆర్ శాంతికుమార్ ఎస్టేట్ మేనేజర్ పిరియ రమేష్, సెక్యూరిటీ విభాగాధిపతి, కె అప్పన్న పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండండి



నరసన్నపేట డిసెంబర్.01,తరంగాలు: నరసన్నపేట మండల కేంద్రంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం విచ్చల విడిగా జరుగుతుందని దానికి యువతి దూరంగా ఉండాలని నరసన్నపేట పోలీస్ స్టేషన్ మహిళా ద్రాక్షాయని తెలిపారు. నారి శక్తి కార్యక్రమం భాగంగా సోమవారం అవగాహన కలిపియించారు. సైబర్ నేరగాలి సైబర్ నేరగాలి పట్ల అవగాహన కలిగి ఉండాలి తెలిపారు.

## కృష్ణారావు గురు భవాని ఆధ్వర్యంలో "మహా పడిపూజ"



ఆముదాలవలస డిసెంబర్.01,తరంగాలు: ఆముదాలవలస, పూజా రిపేటలో దుర్గా భావాన్ని మహా పడి పూజ మహోత్సవం, కృష్ణ రావు గురుభవాని ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దుర్గ భవాని మహా పడిపూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహాపడి పూజకు, భవాని దీక్షాపరులు, అయ్యప్ప స్వాములు, ఈశ్వర దీసాఖాపరులు, కుమారస్వామి మాలాధారణపరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. గురు భవానిలు కృష్ణారావు, బాల భవాని, వేద పండితులు కిషోర్ ఆధ్వర్యంలో ఈ మహా పడిపూజ ఆద్యాంతం భక్తి పర్వసమై, భక్తులకు కనువింపు చేసింది. ఈ కార్యక్రమ మార్గదర్శులుగా శ్రీను, హరీష్, లక్ష్మణరావు, దుర్గ ప్రసాద్, హేమంత్, వాసు, యస్వంత్, మన్మధరావు, రవి, మోహన్ రావు, రమణ, కూన.నాగు భవానిమాతలు నిలిచి, పడి పూజలో బాగమయ్యారు.అయ్యప్ప గురు స్వాములకు, ఆధ్యాత్మిక గురువులకు, ఆ దుర్గా భవాని మహాప డిపూజ సన్నిధిలో సత్కరించి, అమ్మ ఆశిస్సులు పొందారు. ఈ మహోత్తర ఆధ్యాత్మిక కార్యక్రమంలో నగర ప్రముఖులు, రాజకీయ నాయకులు, వక్తలు, స్వచ్ఛంద సేవకులు, ఆధ్యాత్మిక సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకంను ఉపయోగించుకోవాలి



హిరమండలం డిసెంబర్.01,తరంగాలు: ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం ను సద్వినియోగం చేసుకోవాలని మండల బిజెపి సంత అధ్యక్షులు రేళ్ల ఢిల్లేశ్వరరావు కోరారు. సోమవారం అయన మాట్లాడుతూఆయుష్మాన్ భారత్ పిఎంజెఎవై పథకం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంవత్సరానికి రూ.5లక్షల వరకు ఉచిత చికిత్స లభిస్తుంది. అయితే మీరు అర్హులా కాదా అనే విషయం తెలుసుకోవడానికి %జూఎయిు.ఎ.స్త్రశీజ.అఅ`ూఎ × జుశ్రీఅస్త్రఅఎశ్రీవ%? వెళ్లి ఫోన్ నంబర్, ఇతర వివరాలు ఎంటర్ చేసి ఆధార్ నంబర్తో సెర్చ్ చేయాలి. అర్హత ఉంటే కార్డు పొందవచ్చు. అధికారిక సైట్లో అప్లై చేసుకోవచ్చు. ఆఫ్లైన్లో అయితే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించవచ్చు మొబైల్ నంబర్ చాలు.. ఉచితంగా రూ.5 లక్షల వరకూ చికిత్స ఆయుష్మాన్ భారత్ పిఎంజెఎవై పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స లభిస్తుంది. ఇందుకు ఆయుష్మాన్ కార్డు ఉండాలి. ఆధార్కు లింక్ అయిన మొబైల్ నంబర్తో కార్డును సులభంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ల లేదా ద్వారా లాగిన్ అవ్వాలి. అనంతరం కుటుంబ సభ్యుడిని సెలక్ట్ చేసుకుని కార్డు డౌన్లోడ్ చేసుకోవచ్చు. కార్డు డౌన్లోడ్

## కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి : సిఐటియు



టెక్కలి డిసెంబర్.01,తరంగాలు: కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా కార్పొరేట్ కంపెనీలుకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబరు కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు, డిసెంబర్ 31నుండి జరుగుతున్న అఖిలభారత సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు కమిటీ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు, నంబూరు షణ్ముఖరావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న హక్కులు, సంక్షేమం ను సహించలేని బిజెపి పాలకులు పనిగంటలు ను పెంచడం, చట్టాలను కుదించి నేడు కార్మిక హక్కుల పై దాడిచేసారని అన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం తిరిగి పోరాటాలు చేయాలని అన్నారు. టెక్కలి లో ఈ దినం చలోవిశాఖ వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్ మోహన్ రావు జి రామచంద్రుడు తులసి బోనలక్ష్మి సిటి మోహన్ వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ఒక పేదింటి పెయింటర్ కుటుంబానికి ఆర్థిక సాయం

టెక్కలి డెక్కన్ న్యూస్ : శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం దామోదపురం గ్రామానికి చెందిన పర్రి రామకృష్ణ వృత్తి రీత్యా పెయింటింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించు కునేవాడు. ఇటీవల పనిచేస్తున్న సమయంలో కాలు జారి పడిపోవడంతో కాళ్ళకు బలమైన గాయం కావడంతో ఏ పనికి వెళ్లలేక తినడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న అభయ యువజన సేవా సంఘం వాళ్లు ఆ కుటుంబ సభ్యులకు సోమవారం 6000 రూపాయలు, నెల రోజులకు సరిపడేలా 25 కేజీల రైసు 20 రకాల నిత్యవసర వస్తువులు అందజేసినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ ఆరు వేలు సంఘ సభ్యులు వకుళాభరణం ఈశ్వరరావు



సమకూర్చినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభయం సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు, సెక్రటరీ లాడె కామేశ్వర, ట్రెజరర్ శ్రీనివాస్ బెహరా సంఘ సభ్యులు వకుళాభరణం ఈశ్వరరావు, యన్ సింహాచలం, అద్దాల వీరబ్రచారి, జగదీశ్ పొరిడ, ధర్మవరపు పూర్ణాచారి, మున్నా, ఉంగరాల గోవింద రావు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం...



నరసన్నపేట డిసెంబర్.01,తరంగాలు: ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకా రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి తెలిపారు.సోమవారం నరసన్నపేట మండలం, గోపాల పెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వ యంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొందర, కూరాకుల కార్పొరేషన్ ఛైర్మన్ దామోదర నర్సింహులు, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్ , మండల పార్టీ అధ్యక్షులు అదపా చంద్రశేఖర్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి -అప్పలనా యుడు, , గదిలి ఈశ్వరరావు , పాలకొండ సూర్య నారాయణ, సింగూరి భీష్మాచా ర్యులు మార్పు గోవింద, బొట్ట వినోద్ ,సతీష్, గోపి, మహేష్, రాజేష్ , హరిబాబు మరియు ఎంఎ ీ డీవో , సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భవన స్థలం కోసం వినతి

### జై భీమ్ సేవా సంఘం బుడుమూరు



లావేరు డిసెంబర్.01,తరంగాలు: శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం, బుడుమూరు గ్రామం దళితులు జై భీమ్ సేవా సంఘం ద్వారా లావేరు మండలం, తహసీల్దార్ మరియు ఎంపిడిఓ కి అంబేద్కర్ సామజిక భవనం నిర్మించు కొనుటకు స్థలం కేటాయించామని, పూర్వం నుండి ఇప్పటివరకు దళిత కమ్యూనిటీ కి గ్రామంలో భవనం లేదని తెలియజేస్తూ సంఘ అధ్యక్షులు మరియు కుల పెద్దలు ద్వారా దరఖాస్తు ఇవ్వటం జరిగింది.

## తాళ్లవలస డయేరియా ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా



సంతబొమ్మాలి డిసెంబర్.01,తరంగాలు: తాళ్లవలస గ్రామంలో డయేరియా వ్యాప్తి చెందిన నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తక్షణమే స్పందించారు. ఈ విషయమై ఆయన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి, గ్రామంలో నెలకొన్న పరిస్థితుల వివరాలను తెలుసుకున్నారు. డయేరియా వ్యాప్తిని అరికట్టేందుకు తక్షణమే గ్రామాన్ని సందర్శించి, సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. తాళ్లవలస గ్రామానికి వైద్య బృందాలను పంపించి, బాధితులకు అత్యవసర చికిత్స అందించాలని, శుభ్రతా చర్యలను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం విషయంలో ఎటువంటి అలసత్వం ఉండకూడదని స్పష్టం చేస్తూ, అవసరమైన మందులు, తాగునీటి నమూనాల పరీక్షలు, శానిటేషన్ చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశా

## పాఠశాలల సందర్శనలో ఎంఈఓ



వేపాడ డిసెంబర్.01,తరంగాలు: విద్యారంగ అభివృద్ధి, బోధన-అభ్యసన ప్రక్రియల పురోగతిని పరిశీలించేందుకు మండలంలోని ఆకలి సీతంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎం ఈఓ ఎన్. నాగభూషణ్ రావు సోమవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలల పరిసరాల శుభ్రత, టాయి లెట్లు, కిచెన్, గార్డెన్ తదితరమౌలికసదుపాయాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.అలాగే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుగు, ఇంగ్లీష్, చతుర్విధ పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యారంగ అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతి కోసం ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు.

## యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



దత్తిరాజేరు డిసెంబర్.01,తరంగాలు: ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి చేందాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ కంపెనీలు పెట్టేందుకు యాజమాన్యాలతో ఒప్పందాలు చేసుకున్నారని రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు పేదరిక నిర్మూలన ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెదమానాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీని ఆయన సోమవారం ప్రారంభించారు ఇంటింటికి వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందజేశారు. గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ పేదల సమస్యలను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని సామాజిక పింఛన్లు వెయ్యి నుంచి 2వేలుకు ఆ తర్వాత మూడు వేల నుంచి ఒక్కసారి నాలుగు వేలకు పెంచి వారిని ఆదుకున్నారని చెప్పారు గత ప్రభుత్వం హయాంలో పింఛన్లు 2000 నుంచి 3వేలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని అన్నారు పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉండేది టిడిపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

### గ్రామ వార్డు సచివాలయ

## ప్రత్యేక అధికారిగా రవి బాధ్యతలు



దత్తరాజేరు డిసెంబర్.01,తరంగాలు: మండలంలోని గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారిగా బి రవి సోమవారం బాధ్యతలు చేపట్టారు ఆయన పూసపాటిరేగ మండలంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తూ ప్రమోషన్ పై దత్తరాజేరు మండలానికి ప్రత్యేక అధికారిగా రావడం జరిగిందన్నారు. ఆయనకు మండల సిబ్బంది స్వాగతం పలికి ఏవో శివాజీ ఆయన్నీ జాయిన్ చేసుకున్నారన్నారు ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగస్తులు అందరూ సమయపాలన పాటించి ఉదయం 10 గంటలకు సచివాలయం కు వచ్చి పేస్ యాప్ మూమెంట్ బుక్ లో సంతకం చేసి ఫీల్డ్ కి వెళ్ళాలి అన్నారు. మళ్ళీ సాయంత్రం ఐదు గంటలకు సంతకం పెట్టాలన్నారు. అలాగే చేయని యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు అన్ని సచివాలయాలు తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

### "దిట్వా తుపాను" ధాటికి

## కించుమండ రైతుల ఆందోళన



డుంబ్రిగూడ డిసెంబర్.01,తరంగాలు: దిట్వా తుపాను కారణంగా కుంభవృష్టి కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని కించుమండ గ్రామ పంచాయతీ రైతులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పొలాల్లో పక్వానికి వచ్చిన వరి కుప్పలు వర్షం నీటిలో తడిసి మొలకెత్తడం, ధాన్యం నాణ్యత పూర్తిగా కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తమ కష్టార్జితాన్ని కాపాడుకోవడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. పొలాల్లోని వరి కుప్పల చుట్టూ బరకాలు (టార్పాలిన్) కప్పుతూ, వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ నిరంతరం కురుస్తున్న వర్షం వల్ల చాలా చోట్ల ఈ ప్రయత్నాలు ఫలించడం లేదని రైతులు ఆందోళనల చెందుతున్నారు.

## జర్నలిస్టులు అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించండి.

విశాఖపట్నం డిసెంబర్.01,తరంగాలు: విశాఖ జిల్లాలో జర్నలిస్టులు అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని, తక్షణమే అందుకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నేతలు జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ను అభ్యర్థించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టర్ ను జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు పి నారాయణ ల ఆధ్వర్యంలో పలువురు యూనియన్ నేతలు కలిసి అందుకు సంబంధించిన వినతిపత్రం సమర్పించారు. కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులకు మాత్రమే హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ కు వీరు వివరించారు. అయితే జర్నలిస్టులు అందరు వద్ద తెల్ల రేషన్ కార్డులు లేవని కాబట్టి అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు. చాలా కాలం నుంచి జర్నలిస్టులకు వైద్య పరీక్షలు చేయలేదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయా వినతులపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విశాఖ జిల్లా డిడి సదాశివరావుతో అక్కడికక్కడే చర్చించి జర్నలిస్టుల హెల్త్ ప్రీమియం కు సంబంధించిన వివరాలతో తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. వైద్య పరీక్షలు నిర్వహణ కోసం ఇప్పటికే పలు ఆసుపత్రులతో సంప్రదించడం జరిగిందని, కేజీహెచ్ లో కూడా వైద్య పరీక్షలు చేయించేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. వీలైనంత త్వరలో ఆయా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ స్పష్టం చేసినట్లు గంట్ల శ్రీను బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో విశాఖ జిల్లా ఫెడరేషన్ కార్యదర్శి జి .శ్రీనివాసరావు, బ్రాడ్



కాస్ట్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కే మదన్న,దరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ సాంబశివరావు ఇతర ప్రతినిధులు బి ఆనంద్, చిన్న మధ్య తరహాపత్రికల సంఘం ప్రతినిధి బొబ్బర ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు జి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## అత్యధిక పింఛన్ల పంపిణీ కూటమితోనే సాధ్యం: ఆర్టీసీ రిజియన్ చైర్మన్ దొన్నుదొర



డుంబ్రిగూడ డెక్కన్ న్యూస్ : దేశంలోనే అత్యధికంగా పింఛన్లను పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం తోనే సాధ్య మైందని ఆర్టీసీ రిజియన్ చైర్మన్ దొన్నుదొర పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామిని నెరవేర్చి పింఛన్లను పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం కూటమితోనే సాధ్యమని, గిరిజన ప్రాంతాలను కోట్లాది రూపాయల నిధులతో డోలి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇప్పటికే శరవేగంగా అభివృద్ధి పన ులు జరుగుతున్నాయని, గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికీ పింఛన్లు, అన్నదాత సుఖీభవ వంటి కీలక కార్యక్రమాలను అమలు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని ఆయన గుర్తుచేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి సహకరిస్తే గ్రామాలు మరింత వేగంగా అభివృద్ధి బాట పడతా యన్నారు. కితలంగి ప్రాంతంలో అరకు పార్లమెంటరీ కోశాధికారి నాగేశ్వరరావు పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు కార్యక్ర మంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, తెదేపా-జనసేన మండల అధ్యక్షులు దన్నేశ్వరరావు, ఆనందరావు, మాజీ ఎంపీటీసీ అర్జున్, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు నర్సయ్య, రాంబాబు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## డిజైర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ

### జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన బాజపా నేత డా" కేఎన్ఆర్




గాజువాక డిసెంబర్.01,తరంగాలు: ప్రాణాంతక ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని అందుకోసం ప్రజల్లో చైతన్యం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గాజువాక అఫీషియల్ కోలనీలోని డిజైర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా నరసింగరావు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ బాధిత పిల్లలను అక్కున చేర్చుకొని వారి ఆలనా పాలనా చూస్తూ వారిలో మానసిక స్థైర్యాన్ని నింపుతున్న డిజైర్ సొసైటీ నిర్వాహకులను అభినందించారు. మహమ్మారి ఎయిడ్స్ బారినపడి అనేక మంది అనారోగ్యంతో బాధపడుతున్నారని అటువంటి పరిస్థితులు మళ్లీ రాకూడదని అన్నారు. ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పాటుపడాలని సూచించారు. డిజైర్ సొసైటీ ఇంచార్జి పి.లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వార్డు తెదేపా, వైసీపీ నేతలు అక్కిన లక్ష్మణరావు, సిరట్ల వాసు, ఎన్ఆర్ఐ గొందేశి సుధీర్ రెడ్డి, పూర్ణిమ, స్ఫూర్తి అనాధ ఆశ్రమం, ట్రూత్ ట్రస్ట్,జనరేషన్ యువ, రవీంద్ర ఇండియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ఆయా కోలనీల మీదుగా జగ్గు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

## వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కిశోర్ బాలికలకు చిల్డ్రెన్ క్యాంప్




చింతపల్లి డిసెంబర్.01,తరంగాలు: చింతపల్లి వాసవ్య మహిళా మండలి అధ్వర్యంలో సోమవారం చిల్డ్రెన్ క్యాంప్ విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం పి డి ఓ సీతామహాలక్ష్మి, సిడిపిఓ శ్రీదేవి, వాసవ్య మహిళ మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత హజరై బాలికలకు ప్రేరణాత్మక సందేశాలను అందించారు. ఈ క్యాంప్‌లో ప్రధానంగా డ్రాపౌట్స్ అయిన విద్యార్థులు మరియు చదువుతున్న విద్యార్థులు మధ్య నుండి 44 మంది పీర్ లీడర్స్ కు క్లారిటీ కాన్ఫిడెన్స్, కమ్యూనికేషన్ కెరీర్ అనే 4 సి ఎస్ ఆధారంగా అవగాహన కల్పించారు. పీర్ లీడర్లు సమాజానికి ఎంత అవసరమో పిడి సునీత సమాచారాన్ని అందించడం మరియు వారి బాధ్యతలను గుర్తించడానికి పీర్ లీడర్‌లకు తోటి నాయకులకు బ్యాడ్జ్ అందించారు. ఎంపీడీవో సీతామహాలక్ష్మి మాట్లాడుతూ బాలికలు ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని చదువు మాత్రమే కాకుండా భవిష్యత్తుకు దారి చూపే సరైన స్కిల్స్ నేర్చుకోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. స్కిల్స్ ఉంటే ఎక్కడైనా తమ లక్ష్యాన్ని సాధించగలరని బాలికలకు సూచించారు. సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న 44 మంది బాలికలు ఉత్సాహంగా అన్ని సెషన్లను పూర్తిచేసి, పీర్ లీడర్‌గా మారే దిశగా స్ఫూర్తి పొందారు. ఈ కార్యక్రమంలో 44 మంది బాలికలు, వాసవ్య మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పోలవరం ఎమ్మెల్యే మీ వైఖరేంటీ?: ఆదివాసీ పార్టీ

జీకేవీధి డిసెంబర్.01,తరంగాలు: పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లేనందున పోలవరం ఎమ్మెల్యే గా మీ వైఖరేంటనీ భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని సూటిగా ప్రశ్నించారు. పోలవరం నియోజకవర్గంలో మొత్తం ఏడు మండలాలలో ఐదు మండలాలు షెడ్యూల్ ప్రాంతంలో రెండు మండలాలు మైదాన ప్రాంతంలో ఉన్నాయి. మైదానం ప్రాంత మండలాలైన కొయ్యలగూడెం,టీ నర్సాపురం మండలాలలో కొన్ని ఆదివాసి గ్రామాలు ఉన్నాయి. అవి ఒకప్పుడు పోలవరం తాలూకాలో ఉండేవి. మండలాల ఏర్పాటు సమయంలో పోలవరం తాలూకాను పోలవరం, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాలుగా ఏర్పాటు చేస్తూ కొన్ని గ్రామాలను కొయ్యల గూడెం, టీ నర్సాపురం, గోపాలపురం మండలాల్లో కలపడం జరిగింది. ప్రస్తుతం రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేయబోయే పోలవరం జిల్లాలో కేవలం రంపచోడవరం చింతూరు డివిజన్లను మాత్రమే నోటిఫై చేయడం జరిగింది. పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలో ఉన్న ముంపు మండలాలు పోలవరం, వేలేరుపాడు, కుకునూరు అలాగే పునరావాస మండలాలు జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం లేకపోవడం శోచనీయం. బాధకరం.ప్రస్తుతం రంపచోడవరం కేంద్రంగా




పోలవరం జిల్లా ఏర్పాటు చేయడానికి నోటిఫై చేసారు. దాన్లో పోలవరం మరియు రంపచోడవరం నియోజకవర్గంలలో షెడ్యూల్ ప్రాంతాన్ని మరియు పోలవరం నియోజకవర్గం, గోపాలపురం నియోజకవర్గంలో ఉన్న మైదాన ప్రాంత మండలాలలో ఉన్న ఆదివాసి గ్రామాలు అవి బుట్టాయిగూడెం జీలుగుమిల్లి మండలాలకు ఆనుకొని ఉన్నాయి. కాబట్టి వాటిని కూడా కొత్త జిల్లాలో చేర్చాలనేది పోలవరం నియోజకవర్గం ప్రజలు డిమాండ్ చేస్తుండగా, పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా, ప్రజలెన్ను ప్రజాప్రతినిధిగా, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా మీరు మాట్లాడకపోవడం ఏమిటని పోలవరం నియోజకవర్గాన్ని కొత్త జిల్లాలో కలపాల, వద్దా చెప్పాలని , మీరు మాట్లాడకపోతే చరిత్ర మిమ్మల్ని క్షమించదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు డా" పి.రామక్రిష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోడే ముక్కయ్య, రాష్ట్ర కార్యదర్శి కన్నప్పరాజు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు తెల్లం రవికుమార్ తదితరులు

## శ్రీకాకుళం ఆర్టిసి బస్టాండ్ కి మోక్షం ఎప్పుడు...



శ్రీకాకుళం డిసెంబర్.01,తరంగాలు: శ్రీకాకుళం పట్టణంలోని నలుమూలల నుంచి ఎంతో మంది ప్రయాణికులు ఇక్కడ నుంచి ప్రయాణం చేయడం జరుగుతుంది కానీ చిన్న వర్షం పడిన బస్టాండ్ చెరువుగా మారిపోతుంది. దానివల్ల ప్రయాణికులు ఎన్ని ఇబ్బందులు పడి మురికి నీటిలోనే నడుచుకుంటూ వచ్చి ప్రయాణికులు ఇబ్బందులు పడి బస్సు ఎక్కి ప్రయాణం చేయడం జరుగుతుంది. ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## మొర్రిగుడ మండలపరిషత్ పాఠశాలలో తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మజీరావు



డుంబ్రిగూడ డిసెంబర్.01, తరంగాలు: పాడేరు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు మండల కేంద్రంలోని గసభ పం చాయతీ మొర్రిగుడ పాఠశాలలో ఉపాధ్యా యులు కొరత ఉన్నారని గసభ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్ పిర్యాదు చేయడంతో సోమవారం పాఠశాల తనిఖీ చేపట్టామని డిఇఓ స్పష్టం చేశారు. సాగర విశ్వనాథ్ టీచర్ ఉద్యోగంరాకుండా పాడేరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వహి స్తున్నా రనీ పేర్కొన్నారు. 227మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఉపా ధ్యాయుల కొరత ఉండటం సబబు కాదని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న మొర్రిగూడ పాఠశాలను హైస్కూల్ గా ప్రమోట్ చేయాలనీ కోరడమైనది. అలాగే జంగిడివలస, గొంది గూడ, చిమిలిగూడ పాఠశాల భవనం పనులు పూర్తి చేయాలనీ కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మజీ సోమవారం మొర్రిగూడ ఎంపీయుపీ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథ కాన్ని పరిశిలిం చడంతో పాటు విద్యార్థుల హాజరు పట్టికను పరి శీలించారు. మరుగుదోడ్ల వినియోగం, పరిసరాలను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిర్మాణం దశలో ఉన్న పాఠశాల భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్య క్రమంలో మండల విద్యాశాఖాధికారి సుందరరావు, సీఆర్పీ బాలు, వార్డ్ మెంబర్స్ పాంగి సత్యనారాయణ, వంతాల ఆనందరావు, పాఠశాల చైర్మన్ పాంగి రంజిత్ కుమార్, పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు పాంగి నీలకంఠం, ఉపాద్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### హాట్ హాట్ గా మండల సర్వసభ్య

## సమావేశం : సభ దృష్టికి పలు సమస్యలు




ఆనందపురం డిసెంబర్.01,తరంగాలు: ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శారదా ప్రియాంక అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. పంచాయతీల నుండి నాయకులు అనేక సమస్యలను అధి కారులు దృష్టికి తీసుకువచ్చారు. హౌసింగ్, విద్యుత్, వ్యవసాయం, జలజీవన్ మిషన్, ఎన్ఆర్ఈజీఎస్, విద్యుత్ పలు శాఖ అధికా రులు కు సమస్యలను తెలిపారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందించిన ఇళ్ల స్థలాలు లబ్ధిదారులకు పట్టాల అందించి రిజి స్ట్రేషన్ అయినప్పటికీ ఎక్కడ ఎటువంటి నిర్మాణాలు జరగలేదని లబ్ధిదారులు నిర్మాణం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ అధి కారులు కార్యాచరణ చేయడం లేదని రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో సరిహద్దు పూర్తిస్థాయిలో చేయలేదు. రాళ్లును వెంటనే పాతాలని వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు మం డల డిప్యూటీ తాసిల్దార్ చేతన్ కుమార్ కు తెలిపారు. అలాగే శు భశ్రీ కళ్యాణ మండపం నుండి రామాలయం వరకు వర్షాధార గెడ్డలను శుభ్రం చేయాలని కొన్నిచోట్ల గెడ్డలు ఆక్రమణలకు గురి అవుతున్న నేపథ్యంలో ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందించిన 72 గజా లస్థలంలో రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. బంటుపల్లి గ్రామపంచాయతీలు నూతన పాఠశాల భవనానికి స్థలం ఉన్న ప్పటికీ భవనం నిర్మాణానికి సంబంధించిన అనుమ తులు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతిని ధులు సమ స్యలను తెలిపారు. మండల అభి వృద్ధి అధి కారివి జానకి, డిప్యూటీ తాసిల్దార్ చేతన్ కుమార్, ఎం పీపీ శారదా ప్రియాంక, బి ఆర్ బి నాయుడు, ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం అధ్యక్షులు గంర్రెడ్డి సోంబాబు, పాం డ్రంకి అప్పలరాజు, రౌతు నాగరాజు, సర్పంచులు కలిమి గంగరాజు, కోన పైడిరాజు,

## డెంకాడ మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గా బద్దుకొండ రామునాయుడు

డెంకాడ డిసెంబర్.01,తరంగాలు: డెంకాడ మండల యువజన విభాగం అధ్యక్షుడు గా బద్దుకొండ రామునాయుడు నియ మి స్తూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యాల యం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా జడ్పీ చైర్మన్ మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యులు మరియు వైస్సార్సీపీ నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయ కర్త బద్దుకొండ అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పిన్నింటి తమ్మునా యుడు , జడ్పీటీసీ బద్దుకొండ లక్ష్మి, నియోజకవర్గ యువజన విభా గం అధ్యక్షులు బద్దుకొండ ప్రదీప్ నాయుడు, వైస్సార్సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ జోనల్ ఇంచార్జి బద్దుకొండ మణిదీప్ నాయుడు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులందరికీ బద్దుకొండ రామునాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
మంగళవారం 2 డిసెంబర్ 2025



# టాప్ లేపేసిన అవ్‌నీత్.. లోన దాగిన టాటూ సొగసు

అవ్ నీత్ కౌర్.. ట్రెండీ ఫ్యాషన్ సెన్స్ తో కుర్రకారు గుండెల్లో గిలిగింతలు పెడుతున్న బ్యూటీ. ఈ ఉత్తరాది భామ నిరంతర ఫోటోషూట్లు ఇంటర్నెట్ లో జోరుగా వైరల్ అవుతున్నాయి. అయితే నవ్ నీత్ స్టైల్ స్టేట్ మెంట్లకు ప్రశంసలతో పాటు, ఒక సెక్షన్ నెటిజనుల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి కారణం అన్ లిమిటెడ్ బోలి ట్రీట్అవ్ నీత్ మరోసారి లేటెస్ట్ ఫోటోషూట్ తో గుబులు రేపుతోంది. స్టైలిష్ బ్లూ డెనిమ్స్ - వైట్ టాప్ ధరించిన ఈ కుర్రబ్యూటీ టాప్ లేపేసిందని చెప్పాలి. ఎంపిక చేసుకున్న డిజైనర్ లుక్ కి తగ్గట్టుగానే అదిరిపోయే గ్రే కలర్ గ్లాసెస్ ని ధరించిన అవ్ నీత్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. ఇదేకాదు.. అవ్‌నీత్ తన సన్నజాజి నడుము సొగసును, ఎద అందాల దిగువన ఉన్న టాట్టూను అందంగా ప్రదర్శిస్తోంది. ఈ బ్యూటీ నాభి అందాలను ప్రదర్శిస్తున్న స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో జోరుగా వైరల్ అవుతోకెరీర్ మ్యాటర్ కి వస్తే, అవ్ నీత్ బుల్లితెర నుంచి సినీరంగంలో ప్రవేశించింది. కౌర్ %-%మర్దానీ%-%లో మీరా పాత్రతో %-%టికు వెడ్స్ షేరు%-%లో టికు పాత్రలతో పాపులరైంది. చంద్ర నందినిలో చారుమతి, అలాద్దీన్‌లో యాస్మిన్ - నామ్ తో సునా హెూగా చిత్రాల్లో పాత్రలతో ఆకట్టుకుంది. అవ్ నీత్ కౌర్ 2010లో జీ టీవీ డ్యాన్స్ షో డాన్స్ ఇండియా డాన్స్ లిల్ మాస్టర్స్‌తో తన వృత్తిని ప్రారంభించింది. అవ్ నీత్ సెమీ-ఫైనల్‌కు ముందే ఎలిమినేట్ అయింది. ఆ తర్వాత డ్యాన్స్ కే సూపర్‌స్టార్స్‌లో పాల్గొంది. ఈ వేదికలో ఆమె %-%డ్యాన్స్ ఛాలెంజర్స్%-% బృందంలో చేరింది. కౌర్ 2012లో లైఫ్ ఓకే మేరీ మాతో తన నటనా రంగ ప్రవేశం చేసింది. ఇందులో ఆమె జిల్మిల్ పాత్రను పోషించింది. ఆ తర్వాత %హాదీ% టీవీ తేధే హై పర్ తేరే మేరే హైన్‌లో నటించింది. 2012లో, కలర్స్ టీవీ సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో ఝలక్ దిఖ్లా జాలో పాల్గొంది, అక్కడ ఆమె దర్శీల్ సఫారీతో పోటీ పడింది. ఈ షోలో కనిపించిన అతి పిన్న వయస్కురాలుగా రికార్డులకెక్కిందిఆ తర్వాత లైఫ్ ఓకే%-%లో సావిత్రి - ఏక్ ప్రేమ్ కహానీలో నటించింది. అందులో రాజకుమారి దమయంతి పాత్ర పోషించింది. ఆగస్ట్ 2013లో కౌర్ జీ టీవీ %-%ఏక్ ముత్తి ఆస్మాన్%-%లో పాఖీ పాత్ర పోషించింది. కౌర్ 2014లో ప్రదీప్ సర్కార్ మర్దానితో తన సినీ జీవితాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస చిత్రాల్లో నటిస్తోంది. ఆమె సన్నీ సింగ్ సరసన %-%లవ్ కి అరేంజ్ మ్యారేజ్%-%లో కూడా నటించింది.



# సిగరెట్ వెలిగించిన కృతి సనోన్.. ఇదీ అసలు నిజం!

మహేష్ 1-నేనొక్కడినే చిత్రంతో కథానాయికగా పరిచయమైంది కృతి సనోన్. ఆరంగేట్రమే డ్యాషింగ్ పెర్ఫామర్ గా పేరు తెచ్చుకుంది%మహేష్ 1-నేనొక్కడినే చిత్రంతో కథానాయికగా పరిచయమైంది కృతి సనోన్. ఆరంగేట్రమే డ్యాషింగ్ పెర్ఫామర్ గా పేరు తెచ్చుకుంది. ఈ సినిమా చూశాక, దర్శకుడు సుకుమార్ ఎంపిక తప్పు కాదని క్రిటిక్స్ అంగీకరించారు. ఆ తర్వాత నాగచైతన్య సరసన %-%దోచేయ్ %-%చిత్రంలో నటించింది. ప్రభాస్ నటించిన ఆదిపురుష్ లో సీత పాత్రలోను నటించింది. అయితే దురదృష్టవశాత్తూ టాలీవుడ్ లో ఈ భామకు అన్నీ పరాజయాలే ఎదురయ్యాయిఓవైపు హిందీ చిత్రసీమలో నటిస్తూనే, ఇతర భాషలలో తన ప్రయత్నాలను ఆపడం లేదు కృతి. తాజాగా ఈ బ్యూటీ సిగరెట్ తాగుతున్న ఫోటో ఒకటి ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ఆదిపురుష్ భామ ఇంత స్వేచ్ఛగా సిగరెట్ తాగుతోందేమిటి! అంటూ అభిమానులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం సినిమా కోసం నటన మాత్రమే. కృతి స్వతహాగా సిగరెట్ స్మోక్ చేస్తుందా లేదా? అనేదానిపై ఎలాంటి క్లూ లేదుకృతి నటించిన తేరే ఇష్క్ మే ఇటీవలే థియేటర్లలోకి విడుదలైంది. ధనుష్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించాడు. తొలి వీకెండ్ చక్కని వసూళ్లను అందుకుంది. ఆనంద్ ఎల్ రాయ్ ఈ జంటను తెరపై అందంగా చూపించారని ప్రశంసలు కురిసాయి. తేరే ఇష్క్ మే తొలి రోజున రూ. 16 కోట్లు ఆర్జించగా, శనివారం రూ. 17 కోట్లతో, ఆదివారం రూ. 18.75 కోట్ల వసూళ్లతో చక్కని గ్రాఫ్ ని మెయింటెయిన్ చేసింది. ఈ చిత్రం మొదటి వారాంతంలో రూ. 51.75 కోట్ల వసూళ్లతో ఫర్వాలేదనిపించిందితేరే ఇష్క్ మెయిన్ కథ ఎమోషనల్ డెప్త్ ఉన్నది. ఒక తిరుగుబాటు దారుడైన యువకుడిని ప్రేమించిన యువతి పడే కష్టనష్టాలను, బ్రేకప్ లోని బాధను తెరపై ఆవిష్కరించడంలో ఆనంద్ ఎల్ రాయ్ పనితనం కనిపించిందని ప్రశంసలు కురిసాయి. ఒక విధ్వంశం.. ఒకానొక బాధాకరమైన సంఘటనలో కృతి సిగరెట్ వెలిగిస్తున్న వీడియో గ్లింప్స్ ని కూడా ఆనంద్ ఎల్ రాయ్ ప్రమోషన్స్ లో ప్రదర్శించారు. ప్రస్తుతం ఈ యూనిక్ వీడియో నుంచి ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. నిజ జీవితంలో ఫ్రస్టేషన్ కి గురైనప్పుడు కృతి

# సమంత తో పాటు దర్శకులను వివాహం చేసుకున్న సెలబ్రిటీస్ వీళ్లే!




అయితే అలాంటి రాజ్ నిడిమోరుని తాజాగా సమంత పెళ్లి చేసుకొని వివాహ బంధంలోకి అడుగు పెట్టింది. మరి సమంత దారిలో దర్శకులను పెళ్లి చేసుకున్న హీరోయిన్స్ ఎవరెవరు ఉన్నారో ఇప్పుడు చూద్దాం..సమంత రుత్ ప్రభు కాస్త సమంత నిడిమోరుగా మారిపోయింది. తాజాగా ఈరోజు అనగా డిసెంబర్ 1 2025న సమంత కోయంబత్తూర్ లోని ఈశా యోగ సెంటర్ దగ్గర ఉన్న లింగ భైరవి అమ్మవారి టెంపుల్ లో భూత శుద్ధి పద్ధతిలో వివాహం చేసుకున్నారు. నాగచైతన్యతో విడాకుల తర్వాత సమంత ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. అదే సమయంలో నిర్మాత, దర్శకుడు అయినటువంటి రాజ్ నిడిమోరు కూడా తన భార్యతో ఉన్న బంధాన్ని తెంచుకున్నారు. దాంతో పాటే సమంత , రాజ్ ఇద్దరు చెట్టాపట్టాలేసుకొని తిరగడం హాట్ టాపిక్ గా మారింది. అలాగే సమంత చేసే ప్రతి ఒక పనిని సపోర్ట్ చేస్తూ ఆమె వెనకే ఉంటూ అండగా నిలుస్తున్నారు. అయితే అలాంటి రాజ్ నిడిమోరుని తాజాగా సమంత పెళ్లి చేసుకొని వివాహ బంధంలోకి అడుగు పెట్టింది. మరి సమంత దారిలో దర్శకులను పెళ్లి చేసుకున్న హీరోయిన్స్ ఎవరెవరు ఉన్నారో ఇప్పుడు చూద్దాం.. డైరెక్టర్స్ ని పెళ్లి చేసుకున్న హీరోయిన్స్ లిస్టులో రమ్యకృష్ణ, కుష్బూ, యామి గౌతమ్, నయనతార, రాణి ముఖర్జీ వంటి సెలబ్రెటీలు ఉన్నారు.కుష్బూ సుందర్ సి సౌత్ హీరోయిన్ కుష్బూ తమిళ డైరెక్టర్ సుందర్ .సి ని ప్రేమించి పెళ్లి చేసుకుంది. అయితే సుందర్ సి కంటే ముందే కుష్బూ మరో నటుడిని పెళ్లి చేసుకొని పెళ్లైన మూడు నెలలకే విడాకులు ఇచ్చినట్టు తెలుస్తోంది.ఆ తర్వాత డైరెక్టర్ సుందర్ సి తో ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నారు.రమ్యకృష్ణ - కృష్ణవంశీ దర్శకుడిని ప్రేమించి పెళ్లి చేసుకున్న హీరోయిన్ల లిస్టులో రమ్యకృష్ణ కూడా ఉంటుంది. రమ్యకృష్ణ.. కృష్ణ వంశీ డైరెక్షన్లో వచ్చిన పలు సినిమాల్లో యాక్ట్ చేసింది. అలా సినిమా షూటింగ్ సమయంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి

ఈ జంట కూడా పెళ్లి చేసుకున్నారునయనతార - విఘ్నేష్ శివన్:సౌత్ బ్యూటీ నయనతార దర్శకుడు విఘ్నేష్ శివన్ ని పెళ్లి చేసుకుంది. వీరి పెళ్లి సమయంలో ఎన్నో రూమర్లు వినిపించాయి. ముఖ్యంగా స్టార్ హీరోయిన్ అయినటువంటి నయనతార అలాంటి చిన్న దర్శకుడిని పెళ్లి చేసుకోవడం ఏంటి అని విమర్శలు కూడా వచ్చాయి. కానీ ఆ విమర్శలన్నింటినీ పక్కనపెట్టి ఈ జంట పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. ఇక విఘ్నేష్ శివన్ కంటే ముందే శింబు, ప్రభుదేవాలతో ప్రేమాయణం నడిపించిందియామి గౌతమ్ - ఆదిత్యధర్ :బాలీవుడ్ బ్యూటీ యామి గౌతమ్ అంటే తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితమే. ఈ హీరోయిన్ అల్లు శిరీష్ మొదటి మూవీ గౌరవం మూవీలో హీరోయిన్ గా నటించింది. అలాగే ఈ హీరోయిన్ పేరు టక్కున గుర్తుకు రావాలంటే ఫెయిర్ అండ్ లవ్లీ యాడ్ పేరు చెప్తే అందరికీ ఇట్టే గుర్తుకు వస్తుంది. అలా బాలీవుడ్లో పలు సినిమాలు చేసిన యామి గౌతమ్ దర్శకుడు ఆదిత్యధర్ ని ప్రేమించి పెళ్లి చేసుకుంది.రాణి ముఖర్జీ - ఆదిత్య చోప్రా:బాలీవుడ్ బ్యూటీ రాణి ముఖర్జీ బాలీవుడ్ లో ఫేమస్ అయినటువంటి యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ చైర్మన్ అయినటువంటి నిర్మాత, దర్శకుడు అయిన ఆదిత్య చోప్రాని ప్రేమించి పెళ్లి చేసుకుంది. అయితే రాణి ముఖర్జీకి అది మొదటి పెళ్లి అయినప్పటికీ ఆదిత్య చోప్రా రాణి ముఖర్జీ కంటే ముందే పాయల్ ఖన్నాని పెళ్లి చేసుకున్నారు.వీరిద్దరికి విడాకులు అయ్యాక 2014లో రాణి ముఖర్జీని పెళ్లాడారు. అలా సినిమా ఇండస్ట్రీలో ఉన్న ఎంతోమంది నటీమణులు దర్శకులను పెళ్లి చేసుకున్నారు. ఈ లిస్టులో తాజాగా సమంత కూడా చేరిపోయింది. ఇక సమంత పెళ్లి ఫోటోలు వైరల్ అవ్వడంతో ఉపాసన, లావణ్య త్రిపాఠి, సుస్మిత కొణిదెల,అనుపమ వంటి కొంతమంది సెలబ్రిటీలు ఈ జంటకు కంగ్రాట్స్ చెప్పారు.



# సెల్ఫీ ఫోజులతో క్రిస్మస్ సెలబ్రేషన్స్ మొదలుపెట్టేసిన బుట్ట బొమ్మ!

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ.. ప్రతి విషయాన్ని అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది.%డిసెంబర్ నెల మొదలైందంటే చాలు ప్రతి ఒక్కరికి గుర్తొచ్చేది క్రిస్మస్.. చిన్నపిల్లలను మొదలుకొని పెద్దల వరకూ.. సామాన్యులను మొదలుకొని సెలబ్రిటీల వరకూ..ప్రతి ఒక్కరు అత్యంత ఘనంగా జరుపుకునే వేడుక ఇది. ఒకప్పుడు కేవలం పాశ్చాత్య దేశాలలో మాత్రమే ఈ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఎక్కువగా జరిగేవి. ఇప్పుడు ఇండియాలో కూడా ఈ క్రిస్మస్ సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఊరువాడ మతం భాషతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఇప్పుడు అన్ని పండుగలను కలగలిపి జరుపుకుంటున్నారు. అందులో భాగంగానే క్రిస్మస్ పండుగను కూడా ప్రతి ఒక్కరు చాలా ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ క్రమంలోనే డిసెంబర్ నెల ప్రారంభం అయ్యిందో లేదో అప్పుడే క్రిస్మస్ సెలబ్రేషన్స్ మొదలుపెట్టేసింది బుట్టబొమ్మ పూజా హెగ్డేఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ.. ప్రతి విషయాన్ని అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. అందులో భాగంగానే డిసెంబర్ నెల ప్రారంభం కావడంతో క్రిస్మస్ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్నట్లు క్రిస్మస్ ట్రీ దగ్గర స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ సెల్ఫీ ఫోటోలను అభిమానులతో పంచుకుంది.టీ షర్ట్ ప్యాంట్ ధరించి అందంగా ఫోజులు ఇచ్చిన ఈమె.. మరొక ఫోటోలో బ్లాక్ అవుట్ ఫిట్ ధరించి అందులో తన అందాలతో మెస్మరైజ్ చేసింది. ఈ ఫోటోలు చూసిన అభిమానులు అసలైన క్రిస్మస్ సెలబ్రేషన్స్ షురూ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం పూజ హెగ్డే షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్గా మారుతున్నాయిపూజ హెగ్డే కెరియర్ విషయానికి వస్తే.. నాగచైతన్య హీరోగా నటించిన ఒక లైలా కోసం అనే సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమయ్యింది. ఆ తర్వాత పలువురు స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు అందుకొని ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకున్న ఈమెకు.. అల్లు అర్జున్ హీరోగా నటించిన దువ్వాడ జగన్నాథం, అలవైకుంఠపురంలో సినిమాలు మంచి విజయాన్ని అందించాయి. ముఖ్యంగా అల వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మగా మరింత పాపులారిటీ అందుకుంది పూజ హెగ్డేఇకపోతే ఏమైందో తెలియదు కానీ ఈ మధ్యకాలంలో కథలు ఎంపిక విషయంలో కాస్త తడబాటు పడుతున్న ఈమెకు సరైన సక్సెస్ మాత్రం లభించడం లేదు. అవకాశాలు వస్తున్నా.. సక్సెస్ లేకపోవడంతో ఇప్పుడు రెమ్యునరేషన్ కూడా తగ్గించుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. విషయంలోకి వెళ్తే.. రజినీకాంత్ కూలీ సినిమాలో "మోనిక" అనే స్పెషల్ సాంగ్ చేసినందుకు ఏకంగా 5 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకున్న ఈమె.. రెట్రో సినిమాకు 3.5 కోట్లు తీసుకుంది. విజయ్ దళపతి హీరోగా నటిస్తున్న జననాయగన్ సినిమాకు ఏకంగా 6 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకున్న ఈమె.. ఇప్పుడు రాబోతున్న హిందీ సినిమా దేవా కోసం కేవలం 3 కోట్లు మాత్రమే రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఏది ఏమైనా అవకాశాలు తగ్గుముఖం పట్టడం. ఒకవేళ అవకాశాలు వచ్చినా సక్సెస్ లేకపోవడంతోనే రెమ్యూనరేషన్ ని పూజ హెగ్డే తగ్గించుకున్నట్లు సమాచారం.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**